
# జనవాహిని

8 వ అన్ని భాషల్లోనూవరుస చిత్రాలు


ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -55 బుధవారం - 29-11-2023 పేజీలు -4. వెల రూ.2/-


## తెలంగాణలో మళ్లీ అధికారం మాదే

- ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తున్నాం

-ట్విట్టర్ వేదికగా కెటిఆర్ జోస్యం



2లో



# కాంగ్రెస్ తుఫాన్

- సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు
- ఆరు గ్యారెంటీలను అమలు చేస్తం
- మీతో నాది కుటుంబ సంబంధం
- మల్కాజిగిరి రోడ్ షోలో రాహుల్ గాంధీ

హైదరాబాద్,నవంబర్28 /**జనవాహిని**

తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం సాయంత్రం మల్కాజ్ గిరిలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలతో తమది రక్త సంబంధమని, కుటుంబ బంధమని చెప్పారు. ఇందిరాగాంధీ నుంచి తమ వరకు ఆత్మ సంబంధమని అన్నారు. కుట్రలు, హింస లేని భారత్ కోసం తాను భారత్ జోడో యాత్ర చేసినట్టు చెప్పారు. తనపై మోదీ ప్రభుత్వం 24 కేసులు పెట్టిందని, తనకు ఇచ్చిన క్వార్టర్ ను వాపస్ తీసుకుందని చెప్పారు. తెలంగాణలో ఇంత అవినీతి జరుగుతున్న కేసీఆర్ పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు.

# పోలింగ్ రోజు

## కార్యాలయాలకు సెలవులు

- ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు విధిగా సెలవు ఇవ్వాలి
- ఆదేశాలు ఇచ్చిన ఎన్నికల అధికారి వికాస్ రాజు
- సెలవు ఇవ్వని సంస్థలపై చట్టప్రకారం చర్యలు
- నగరంలో అమల్లోకి వచ్చిన 144 సెక్షన్



హైదరాబాద్,నవంబర్28 /**జనవాహిని**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో అంటే.. నవంబర్ 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలు సెలవు ప్రకటించాలని ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని సంస్థలు సెలవు

- మిగతా 2లో పేజిలో



2లో

# ఇందిరమ్మ రాజ్యమంటే దోపిడీయే

- అరాచకాలకు కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- వారి పాలన సక్కగ లేకనే ఎన్టీఆర్ పార్టీ పెట్టారు
- తెలంగాణ ఉసురు తీసిందే కాంగ్రెస్
- వరంగల్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్

# తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన గడ్డ సిద్దిపేట

## భారీగా తరలివచ్చిన ప్రజలు

- ఎమ్మెల్యేగా గెలిపించి సిఎంను చేసిన గడ్డ గజ్వేల్
- దేశానికి ఆదర్శంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దాను
- ప్రతి ఒక్కరూ ఇక్కడి అభివృద్ధిని గుర్తిస్తున్నారు
- మరింతగా అభివృద్ధితో ముందుకు సాగేలా చేస్తా
- గజ్వేల్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్



గజ్వేల్,నవంబర్28 జనవాహిని:

తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు తనకు బలాన్ని ఇచ్చిన గడ్డ సిద్దిపేట అయితే... ఆ తర్వాత.. సాధించిన తెలంగాణను తీర్చిదిద్దడం కోసం తనను ఎమ్మెల్యేను చేసి,

రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిన గడ్డ ఈ గజ్వేల్ అని సిఎం కెసిఆర్ అన్నారు. గజ్వేల్ నా గౌరవాన్ని పెంచింది. నన్ను ఈ స్థాయికి తెచ్చింది. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా నేను గజ్వేల్ ప్రాంతం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశాను. ఇప్పుడే పెద్దలు ప్రతాపరెడ్డి గారు మీకు అన్నీ వివరించారు.

- మిగతా 2లో పేజిలో

# కాలుష్యరహిత విద్యుత్‌కు ప్రాధాన్యం



## రూ.6600 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో రూ.10వేల కోట్ల ఒప్పందం

## వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

అమరావతి,నవంబర్28/**జనవాహిని**

కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుందని,రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిసు_న్నామని సిఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రారంభోత్సవాలు, పలు ప్రాజెక్టుల పనులకు వర్చువల్ పద్ధతిలో ఆయన శంకుస్థాపన చేశారు. సబ్‌స్టేషన్లు, విద్యుత్ ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా సుమారు రూ.6600 కోట్ల విలువైన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో హెచ్‌పీసీఎల్‌తో రూ.10వేల కోట్ల విలువైన ప్రాజెక్టుపై అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించామని, కొన్నింటి పనులు ప్రారంభిస్తామన్నారు. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి

- మిగతా 2లో పేజిలో

# తెలంగాణలో ముగిసిన ప్రచారం

- సైలెంట్ మోడ్ మొదలయ్యిందన్న ఇసి
- లాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం
- 119 అసెంబ్లీ స్థానాలకు బరిలో 2,290 అభ్యర్థులు
- మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 26 లక్షలు
- ఎన్నికల అధికారి వికాస్ రాజు వెల్లడి



హైదరాబాద్,నవంబర్28 /**జనవాహిని**

తెలంగాణలో సైలెంట్ పీరియడ్ మొదలైందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ వెల్లడించారు. మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత మీడియా మీట్ నిర్వహించిన వికాస్ రాజ్.. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. 'స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలన్నారు. సినిమాలు, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉంది. ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు వద్దు. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు

# తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన గడ్డ సిద్దిపేట

(మొదటి పేజి తరువాయి)

నేను మళ్లా అవన్నీ చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో మంచి నీళ్ల కోసం నానా ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు శాశ్వతంగా ఆ బాధ తీరిపోయింది. సాగు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు ప్రాజెక్టులు, కాలువలు రావడంతో ఆ బాధ కూడా తీరిపోయింది' అని సీఎం అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని పొగడ్తల్లో ముంచెత్తారు. గజ్వేల్ నియోజక వర్గంపై తనకు ఉన్న అభిమానాన్ని, మమకారాన్ని చాటుకున్నారు. గజ్వేల్ తన గౌరవాన్ని పెంచిందని, తనను ఈ స్థాయికి తెచ్చిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. 'మన గజ్వేల్‌కు రైలు వస్తదని ఎన్నడూ అనుకోలేదు, కానీ రైలు కూడా వచ్చేసింది. గజ్వేల్ ఒక గుర్తింపు కలిగిన నియోజకవర్గంగా ఎదిగింది. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడటానికి వస్తున్నరు. మన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కావచ్చు, మన అడవుల పునరుద్ధరణ కావచ్చు, మన మల్లన్నసాగర్ ప్రాజెక్టు కావచ్చు.. ఇట్ల అనేక రకాల పనులను చూడటానికి ఇయ్యాల గజ్వేల్‌కు వస్తున్నరు. మిషన్ భగీరథ పథకాన్ని గురించి తెలుసుకోవడానికి కోమటిబండకు రాని రాష్ట్రమే భారత దేశంలో లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పుడు మనం తాగుతు న్నది, సాగుకు వినియోగిస్తున్నది మనందరం ఎంతో పవిత్రంగా భావించే గోదావరి జలాలు. ఇలా ఒక రోల్ మోడల్‌గా గజ్వేల్ ఎదిగింది. అయితే ఇప్పటికే అయ్యింది చాలా గొప్ప అని మనం సంతోషపడితే కాదు, ఇంకా చాలా అభివృద్ధి కావాల్సి ఉందని సీఎం చెప్పారు. గత 24 ఏండ్లుగా తెలంగాణ ఆశగా, శ్వాసగా బతుకుతున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను, కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీలో ఉన్నారు.

ఈ ఎన్నికల్లో ఇది నా చివరి సభ.. ఇది 96వ సభ. తెలంగాణ రాష్ట్రం గురించి కూడా ఒకసారి చెప్పాలి. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను. కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి. ఇక్కడ వచ్చేటటువంటి ట్రిపుల్ ఆర్ కూడా మన గజ్వేల్ మీదుగానే రాబోతుందని సంతోషంగా తెలియజేస్తున్నా. 24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. ఆ విషయం మీ అందరికి తెలుసు అని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ సందర్భంలో తెలంగాదణ ఎట్ల తేవాలని ఆరాట పడ్డాను. పోరాటం చేశాను. కాంగ్రెస్ పార్టీ మోసం చేసినా తట్టుకోని, నిలబడి, మొండిగా, చివరకి మళ్లీ ధోకా చేశారని గుర్తించి, ఇక తప్పదనే నమ్మకానికి వచ్చి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్ష చేస్తే, 33 పార్టీలు మనకు అండగా వస్తే అప్పుడు దిగొచ్చింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ కాంగ్రెస్ పార్టీ అనేక విషయాలు మాట్లాడుతోంది. మేం గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి ఇప్పుడు. అసలు నాకర్థం కాదు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీ రామారావు పార్టీ పెట్టి 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు ఇయ్యాల్సి వచ్చింది.

అప్పటి వరకు మన రాష్ట్రం ఆకలి కడుపుతోనే ఉన్నది కదా..? ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా ఎన్‌కౌంటర్లు, రక్తపాతం జరిగింది. మన తెలంగాణ ఉద్యమంలో 1969లో 400 మందిని కాల్చి చంపింది. ఇవన్నీ కావాలని మళ్లీ కోరుతున్నారు. ఇది ఎట్ల ఉందంటే తద్దినం ఉందని భోజనానికి పిలిస్తే రోజు మీ ఇంట్లో ఇట్లనే జరగాలని అన్నడట యెన్కటికి ఒకడు.

ఇప్పుడు ఆ కాంగ్రెస్ గెలిచేది లేదు సచ్చేది లేదు. కానీ గెలిస్తే మటుకు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు

అని కేసీఆర్ ధ్వజమెత్తారు. బిజెపి ఒక్కటంటే ఒక్క పనిచేయని దానికి ఎందుకు ఓటేయాలని అన్నారు. బిజెపికి ఓటేసి తప్పు చేయొద్దన్నారు.

# కాంగ్రెస్ తుఫాన్



(మొదటి పేజి (తరువాయి)

ఈడీ, ఐటీ, సీబీఐ కేసులెందుకు పెట్టడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ ఒక్కటేనని రాహుల్ పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎంఐఎం పోటీ చేస్తుంది కానీ, తెలంగాణలో చేయదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ తిన్న అవినీతి సొమ్మును కక్కించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ సర్కారులో నిరుద్యోగులకు కొలువు రాలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. పీసీసీ చీఫ్? రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలే కథానాయకులై పోలింగ్ రోజు ముందు ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చెల్లెలు ప్రియాంకతో కలసి ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. పిసిసి చీఫ్ రేవంత్, మైనంపల్లిలు కూడా పాల్గొన్నారు.

# కాలుష్యరహిత విద్యుత్‌కు ప్రాధాన్యం

(మొదటి పేజి (తరువాయి)

వారు చెప్పారని పేర్కొన్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తూ.. అక్కడ సబ్‌స్టేషన్లను ఇవాళ ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నామని సీఎం జగన్ వెల్లడించారు. 12 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నాం, 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నామన్నారు. రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ధోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఇప్పుడు సగటున రూ.2.4కే యూనిట్ ధర వచ్చే పరిస్థితుల్లోకి అడుగులు వేస్తున్నామన్నారు. దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్ల కోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామని, మరి కొన్నింటి పనులు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నామని సీఎం జగన్ వెల్లడించారు. రూ. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. అవేరా స్కూటర్స్ తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నామన్నారు ముఖ్యమంత్రి జగన్. ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. లక్ష స్కూటర్ల ఉత్పత్తి దిశగా సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. తాజా పెట్టుబడి వల్ల అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు. 28 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నామన్నారు. సోలార్,విండ్, పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారని.. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్య రహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

# తెలంగాణలో మళ్లీ అధికారం మాదే

హైదరాబాద్,నవంబర్28: తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఆదిలాబాద్ నుండి అచ్చంపేట దాకా... సిర్పూర్ నుంచి అలంపూర్ దాకా... భద్రాచలం నుంచి జహీరాబాద్ దాకా... తాండూర్ నుంచి చెన్నూర్ దాకా... మధిర నుంచి ముధోల్ దాకా... మక్తల్ నుంచి జుక్కల్ దాకా... తెలంగాణ అంతటా కారు జోరు! మళ్లీ రానున్నది కేసీఆర్ సర్కారు!' అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ముందు గడచిన 58 ఏండ్లలో జరిగిన పనులు దిగదుడుపేనని స్పష్టమవుతున్నది. ఈ రంగం.. ఆ రంగం అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో తెలంగాణ అనేక విజయాలను నమోదు చేసింది. ఈ మేరకు ఆయా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాధించిన విజయాలతో తెలంగాణ ప్రజానీకం వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌కై జై కొడుతున్నట్లు తెలిపారు.'గడచిన తొమ్మిదేళ్లలో కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, అంతకుముందు 58ఏళ్లలో జరిగిన పనులను చూడండి. అభివృద్ధికి ఓటెయ్యండి? కారు గుర్తుకు ఓటెయ్యండి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో 11దఫాలు కాంగ్రెస్, టీడీపీ పాలనలో జరిగిన పనులు, రెండు దఫాల్లో టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఫలితంగా ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట దాక.., సిర్పూర్ నుంచి అలంపూర్ దాక, భద్రాచలం నుంచి జహీరాబాద్ దాక.., తాండూరు నుంచి చెన్నూర్ దాక, మధిర నుంచి ముధోల్ దాక, మక్తల్ నుంచి జుక్కల్ దాక, తెలంగాణ అంతటా కారు జోరు కొనసాగుతున్నదని, మళ్లీ కేసీఆర్ సర్కారే రానున్నదని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. వివిధ రంగాల్లో గతంలో జరిగిన పనులు, గడచిన తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతితోపాటు వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న కొత్త పథకాలను ఆయన వివరించారు.

# తెలంగాణలో ముగిసిన ప్రచారం

(మొదటి పేజి తరువాయి)

ఉండకూడదు. పోలింగ్ స్టేషన్లకు మొబైల్ అనుమతి లేదని వికాస్ రాజ్ వెల్లడించారు. నవంబర్-30న పోలింగ్.. డిసెంబర్-3న కౌంటింగ్ జరుగనుంది. 119 అసెంబ్లీ స్థానాలకు బరిలో 2,290 అభ్యర్థులు రంగంలో ఉన్నారు. బరిలో 221 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్

ఉన్నారు. తెలంగాణలో మొత్తం ఓటర్లు : 3 కోట్ల 26 లక్షలుగా ఉన్నారని తెలిపారు. మహిళా ఓటర్లు : కోటి 63 లక్షల 1,705 మంది కాగా, పురుష ఓటర్లు : కోటి 62 లక్షల 92వేల 418 మంది, ట్రాన్స్‌జెండర్లు : 2,676 మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు : మొత్తం 35,655 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకమైనవి 12వేల పోలింగ్ కేంద్రాలు గుర్తించారు. తొలిసారి 9 లక్షల 99వేల 667 మంది ఓటు హక్కు వినియోగించు కోనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో లక్షా నలభై వేల మంది సిబ్బందిని నియమించారు. 27,175 మంది హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తారు. ఎన్నికల విధుల్లో 40 వేల మంది సిబ్బంది పాల్గొంటారు. ఓటింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం 21,686 వీల్ ఛైర్లు సిద్ధం చేసిన అధికారులు, 80 ఏళ్లు పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు అందచేస్తున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు 644 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ పక్రియను పరిశీలించనున్న 22 వేల మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని వికాస్ రాజు తెలిపారు.

# పోలింగ్ రోజు కార్యాలయాలకు సెలవులు

(మొదటి పేజి (తరువాయి)

ఇవ్వాని ఆదేశించారు. సెలవు ఇవ్వని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ఎన్నికల వేళ కొన్ని సంస్థలు సెలవు ఇవ్వనట్లు తమకు ఫిర్యాదులు అందినట్లు సీఈవో తెలిపారు. ఈ మేరకు ఈ ఎన్నికలకు అన్ని సంస్థలు సెలవు ఇచ్చాయో లేదో పరిశీలించాలని కార్మిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్నికల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని అన్ని విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవు ప్రకటించిన విషయం తెలిసిందే. బుధ, గురువారాల్లో జిల్లా పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ రోజున అంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు.

ఎన్నికలు జరిగే రోజున తెలంగాణలోని అన్ని ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలు సెలవు ప్రకటించాలని సీఈవో వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆ కంపెనీలు హాలిడే ప్రకటించాలన్నారు. సెలవు ఇవ్వని సంస్థలు, కంపెనీలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

తంలో జరిగిన ఎన్నికల్లో కొన్ని ఐటీ, ప్రైవేట్ కంపెనీలు సెలవు ఇవ్వలేదని తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2019 లోక్‌సభ ఎన్నికల రోజున సంస్థలు సెలవులు ఇవ్వకపోవడంతో ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నవంబర్ 30న ఎన్నికల రోజు అన్ని సంస్థలు హాలిడే ఇస్తున్నాయో లేదో పరిశీలించి, సెలవు ఇవ్వని కంపెనీ యాజమాన్యంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖకు తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబరు 29, 30 తేదీల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. గరంలోని పలు విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నవంబరు 29న ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించన్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలకు రెండు రోజుల పాటు సెలవు ప్రకటించారు. డిసెంబర్ 1న మళ్లీ స్కూళ్లు, కాలేజీలూ తెరచుకోనున్నాయి. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముగిసింది. హైదరాబాద్ నగరంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని సీపీ సందీప్ శాండిల్య తెలపారు. ఎన్నికల ముగిసే వరకు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలు నిలిపివేస్తూ హైదరాబాద్ సీపీ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముగిసేవరకు 144 సెక్షన్ కొనసాగుతుందని సీపీ వెల్లడించారు.


ఐదుగురికి మించి ఎక్కడైనా గుమ్మిగడితే చర్యలు తప్పవని సీపీ తెలిపారు. బార్లు, వైన్ షాపులు, పబ్బులు మూసివేయాలని సీపీ ఆదేశాలు ఇచ్చారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే దోపిడీయే

వరంగల్,నవంబర్28 ఇందిరమ్మ రాజ్యమంటే ఎన్‌కౌంటర్లు, ఎమర్జెన్సీలు, దోపిడీలని సిఎం కెసిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు తమ పార్టీ గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగినయ్. తెలంగాణ కోసం ఉద్యమించిన 400 మందిని కాల్చిచంపింద్రు. ఎమర్జెన్సీ పెట్టి అందర్నీ జైళ్లల్ల పెట్టింద్రు. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా..? కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మనలను గోసపెట్టింది. అది సక్కగ ఉంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టేవారు కాదు..కిలో రెండురూపాయల బియ్యం ఇచ్చేవారు కాదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కేఎంసీ గ్రౌడ్స్‌లో నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించారు. 1969 ఉద్యమంలో 400 మందిని చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని విమర్శించారు. ఆరోజు ఆజంజాహి మిల్లును కాంగ్రెస్ అమ్ముకుంటే ఇప్పుడు టీఆర్ఎస్ వచ్చాక కాకతీయ మెగా టెక్ట్సైల్స్ పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. లక్షన్నర ఉద్యోగాలు వరంగల్ జిల్లాలో కల్పించబోతున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాకే రోడ్లన్నీ విస్తరించుకున్నామని చెప్పారు. 24 అంతస్తులతో అత్యంత అత్యాధునిక హంగులతో ఆస్పత్రి నిర్మించుకున్నామని చెప్పారు. తూర్పు, పశ్చిమ అభ్యర్థులు బీసీ బిడ్డలే అని.. వారిని కచ్చితంగా గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. వరంగల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ ఈ వరంగల్ నగరంలోనే జరిగిందని, భద్రకాళీమాత ఆశీర్వాదంతో మనం తెలంగాణ సాధించుకున్నమని అన్నారు. అమ్మవారికి కిరీట ధారణ చేసి తాను మొక్కు కూడా చెల్లించుకున్నానని తెలిపారు. అన్నింటికన్నా మించి వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఏందంటే.. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం పెట్టడం, చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం. ఇది కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నా. నేను ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ గారిని, నాకు ఆ రోజు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారిని నేను మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నా. ఈ సందర్భంగా నేను చెప్పేదేందంటే ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలె. మీరు వేసే ఓటు తెలంగాణతో పాటు వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తది. కాబట్టి అసుంటి ఓటును ఆషామాషీగా వేయవద్దు. మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి వేయాలె. అప్పుడే మంచి జరుగుతది. కాబట్టి మీ గ్రామాలల్లో బాగా చర్చించి, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తేల్చుకుని ఓటేయాలె' అని సూచించారు. 'కొట్లాడంగ, కొట్లాడంగ ఆఖరికి తెలంగాణ ఇచ్చింద్రు. తెలంగాణ ఏర్పడంగనే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఆసరా పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతబంధు, రైతుబీమా లాంటి పథకాలు తీసుకొచ్చినం. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా తాము నిర్ణయాలు చేసినం' అని చెప్పారు.

# పోస్టల్ బ్యాలెట్ వివాదం..
# నోడల్ అధికారి సస్పెన్షన్

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వివాదానికి సంబంధించి నోడల్ అధికారిని ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేసింది. బాలాఘాట్ జిల్లాలో ఓట్ల లెక్కింపునకు ముందే పోస్టల్ బ్యాలెట్‌లను తెరిచినందుకు సంబంధించి పోస్టల్ నోడల్




అధికారిని సస్పెండ్ చేసినట్లు మధ్యప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అనుపమ్ రాజన్ మంగళవారం తెలిపారు.సస్పెండ్ అయిన అధికారిని తహసీల్దార్ హిమ్మత్ సింగ్‌గా గుర్తించారు.

'బాలాఘాట్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించలేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా క్రమబద్ధీకరించడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ఇది జరిగింది. సమయానికి ముందే బ్యాలెట్ బాక్స్ తెరవడంలో విధానపరమైన లోపం సంభవించింది. దీనికి బాధ్యుడైన పోస్టల్ నోడల్ అధికారి సస్పెండ్ చేయడం జరిగింది'

అని ఎన్నికల ప్రధాన అధికారి రాజన్ చెప్పారు.ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను ఓటు వేయడానికి అనుమతించడం లేదన్న రాజకీయ పార్టీల ఆరోపణపై ఆయన స్పందిస్తూ.. రాష్టంలో సుమారు 3.23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సీఈవో రాజన్ తెలిపారు. డిసెంబరు 3న రాష్టంలో ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

- నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
-శాస్త్ర సాంకేతిక మండలి మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ.

విజయవాడ,నవంబర్28రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ - 2023 ఈ నెల 29, 30వ తేదీలలో కె.ఎల్. యూనివర్సిటీలో నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్ కాస్ట్) మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ తెలిపారు. విజయవాడ భవానీపురం లోని అప్ కాస్ట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ పిల్లలు హేతుబద్దంగా ఉండటానికి పరిశోధనలు అర్థం చేసుకోవడానికి పరిసరాలలోని స్థానిక సమస్యలను పరిష్కరించడానికి, పరిష్కారాలను వెతకడానికి శాస్త్రీయ పద్దతులను వర్తింప చేయడానికి బాలల సైన్స్ కాంగ్రెస్ ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరం లోని కె.ఎల్. డీమ్డ్ టూ బి యూనివర్సిటీలో ఈ నెల 29, 30వ తేదీలలో నిర్వహించే 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో రాష్ట్ర నలుమూలల నుండి బాల శాస్త్ర వేత్తలు, గైడ్స్, ఎస్కార్ట్ టీచర్ లు, జిల్లా కో ఆర్డినేటర్లు, జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ లతో సహా మొత్తం 500 మంది పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. విచారణ - ఆధారిత అభ్యాస కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం ఒక నిర్దిష్ట ఫోకల్ థీమ్ పై నిర్వహించబడుతుందని దీనిలో భాగంగా ' లోకల్ ఫర్ గ్లోబల్ ' అనే ప్రాథమిక సూత్రం పై నిర్ణయించబడుతుందన్నారు. కోవిడ్ మహమ్మారి అనంతరం వచ్చిన పరిస్థితుల్లో మానవ శ్రేయస్సు, జీవ వైవిధ్య పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో దాని నిబద్ధతను పరిగణలోనికి తీసుకుంటారన్నారు. విద్యార్థులకు అవగాహన కొరకు 5 ఉప అంశాలుగా విభజించామన్నారు. (1) మీ పర్యావరణ వ్యవస్థను గురించి తెలుసుకోవడం (2) ఆరోగ్యం - పోషణ మరియు సంక్షేమం పెంపొందించడం (3) పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యం కోసం సామజిక మరియు సాంస్కృతిక పద్ధతులు (4) స్వీయ - విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారిత విధానం (5) పర్యావరణ వ్యవస్థ మరియు ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్కరణ. జిల్లా స్థాయిలో బాల శాస్త్రవేత్తలచే 4000 వేల ప్రాజెక్ట్ లను తయారు చేసి


ప్రదర్శించారని తుదిగా 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్ట్ లను ఈ రాష్ట్ర స్థాయి ఈవెంట్ లో ప్రదర్శన కోసం ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. మన రాష్ట్ర కోటా ప్రకారం 17 ప్రాజెక్ట్ లను జాతీయ స్థాయిలో పాల్గొనే ఈవెంట్ కు ఎంపిక చేయబడతామని ప్రతీ జిల్లా నుండి ఒక ప్రాజెక్ట్ ను ఎంపిక చేసి కెవిఆర్ సైంటిఫిక్ సొసైటీ వారి ఎవాల్యుయేషన్ కోసం పంపడం జరుగుతుందన్నారు.

గత సంవత్సరం 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విన్నర్ గా ఎంపికైన ఎస్. లావణ్యను గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదని, అలాగే మంచి ప్రతిభతో ం ? గ్రేడ్ సాధించిన జి. దర్శితను కూడా అభినందిస్తున్నామన్నారు. విద్యాశాఖా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, విద్యా శాఖా కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ తెలిపారు.

# భర్త వ్యక్తిగత వివరాలు భార్యకు చెప్పాల్సిన అవసరం లేదు

## కర్ణాటక హై కోర్టు కీలక వ్యాఖ్యలు

కర్ణాటక,నవంబర్28: వైవాహిక జీవితంలో ఉన్నంత మాత్రాన భర్తకు చెందిన? వ్యక్తిగత వివరాలను భార్యకు తెలియజేయాల్సిన అవసరం లేదని కర్ణాటక హై కోర్టు వ్యాఖ్యానించింది. భర్త వ్యక్తిగత వివరాలు కోరిన భార్య కేసులో సింగిల్? బెంచ్? ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్?పై ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు పేర్కొంది. వివాహం చేసుకున్నంత మాత్రాన భాగస్వామి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించాల్సిన అవసరం లేదని కర్ణాటక హైకోర్టు వ్యాఖ్యానించింది. పెళ్లి జరిగినందు వల్ల భాగస్వామికి సంబంధించిన వివరాలను తెలుసుకోలేరని తేల్చిచెప్పింది. ఈ మేరకు హైకోర్టు సింగిల్? బెంచ్? ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్?ను విచారించిన ద్విసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) దాఖలు చేసిన వ్యాజ్యాన్ని ధర్మాసనం సమర్థించింది. 2016, ఆధార్? చట్టం ప్రకారం వైవాహిక జీవితంలో ఉన్నా సరే.. ఓ వ్యక్తికి పరిమితమైన వ్యక్తిగత వివరాలను ఇతరులకు (భార్యకు కూడా) తెలియాజేయాల్సిన అవసరం లేదని జస్టిస్? ఎస్?? సునీల్? దత్? యాదవ్?, జస్టిస్? విజయకుమార్? ఏ పాటిల్?తో కూడిన డివిజన్? బెంచ్? పేర్కొంది. అయితే అంతకుముందు ఇదే కేసులో హై కోర్టులోని సింగిల్?? బెంచ్? న్యాయమూర్తి.. బాధిత మహిళకు సానుకూలంగా తీర్పునిచ్చారు. దీనిని సవాల్? చేస్తూ యూఐడీఏఐ డైరెక్టర్? ద్విసభ్య ధర్మాసనానికి అప్పీల్?కు వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరోసారి విచారించాలని తీర్పునిచ్చిన సింగిల్? మెంబర్? బెంచ్?ను ఆదేశించింది డివిజన్? బెంచ్. అంతేకాకుండా ఈ కేసులో భర్తను ప్రతివాదిగా చేర్చాలని పేర్కొంది. ఇదీ కేసు.. కర్ణాటక హుబ్బళ్లికి చెందిన ఓ మహిళకు 2005లో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఓ కుమార్తె కూడా ఉంది. అయితే పలు వ్యక్తిగత కారణాలతో కొంతకాలం క్రితం వీరిద్దరు విడిపోయారు. భర్తపై కేసు పెట్టడం వల్ల.. బాధిత భార్యకు, ఆమె కుమార్తెకు ప్రతినెల భరణం కింద రూ.10,000, రూ.5,000లను చెల్లించాలని ఫ్యామిలీ కోర్టు ఆదేశించింది. అయితే న్యాయస్థానం ఆదేశాల ప్రకారం భర్త భరణం చెల్లించకపోగా.. తప్పించుకొని తిరుగుతున్నాడని భార్య ఆరోపించింది. దీంతో అతడి ఆచూకీ కోసం భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(%ఖ×ణూా×%)ని ఆశ్రయించింది బాధితురాలు. తన భర్తకు చెందిన ఆధార్? వివరాలను తెలపాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంది. కాగా, ఈ అప్పీల్?ను 2021, ఫిబ్రవరి 25న ఆధార్? సంస్థ తిరస్కరించింది. అంతేకాకుండా 2016, ఆధార్ చట్టంలోని సెక్షన్ 33 ప్రకారం ఒక వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని.. వాటి గోప్యతకు భంగం కలిగించలేమని స్పష్టం చేసింది. అయితే, ఈ నిర్ణయాన్ని సవాల్? చేస్తూ ఆ మహిళ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంపై స్పందించిన సింగిల్? బెంచ్?.. అప్పట్లో భర్తకు నోటీసులు కూడా జారీ చేసింది. అలాగే మహిళ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని 2023, ఫిబ్రవరి 8న భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థని ఆదేశించింది. అయితే, సింగిల్? బెంచ్? తీర్పుపై హై కోర్టు




డివిజనల్ బెంచ్?కు అప్పీల్?కు వెళ్లిన %ఖ×ణూా×%.. ఆధార్ చట్టంలోని సెక్షన్ 33(1)కి కట్టుబడి ఉండటం తప్పనిసరి అని పేర్కొంది. దీని ప్రకారం వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను ఇతరులకు చెప్పలేమని చెప్పింది. అత్యవసర పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. హైకోర్టు న్యాయమూర్తి ఆదేశిస్తే తప్ప సమాచారం ఇవ్వలేమని వివరించింది. మరోవైపు 'పెళ్లయ్యాక భార్యాభర్తల గుర్తింపు అనేది ఇద్దరికి సంబంధించిన అంశం. దంపతుల్లో ఒకరి గురించిన వివరాలను మరొకరు తెలుసుకోవడంలో అభ్యంతరం లేదు. వీరు కాకుండా బయటి (థర్డ్? పార్టీ) వ్యక్తి సమాచారం కోరినప్పుడు పరిమితులు విధించడం సమంజసమే. ఈ కేసులో ఆ షరతు వర్తించదు' అని భార్య తరఫు న్యాయవాది కోర్టు ముందు వాదించారు.
../...

# 16 రోజుల నిరీక్షణకు తెర

- సురక్షితంగా సొరంగం నుంచి బయటకొస్తున్న కూలీలు
- బయటపడ్డ 41 మంది కూలీలు

ఉత్తరాఖండ్,నవంబర్28 :16 రోజుల పాటు సొరంగంలో చిక్కుకున్న కూలీలను సురక్షితంగా కాపాడేందుకు చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో 41 మంది కూలీలు సురక్షితంగా సొరంగం నుంచి బయటకొస్తున్నారు. ఈ క్రమంలో 16 రోజులుగా అధికారులు నిర్విరామంగా చేపట్టిన సహాయక చర్యలు, లక్షలాది మంది ప్రజల పూజలు ఫలించినట్లైంది. నేలకు సమాంతరంగా తొలుత చేపట్టిన పనులు ఆగిపోయిన చోట నుంచి 12 మంది ర్యాట్ హోల్ మైనర్లు (బొగ్గు గనుల్లో సన్నని మార్గాలను తవ్వడంలో నిపుణులు) తవ్వకం చేపట్టి మిగతా దూరం డ్రిల్లింగ్ పూర్తి చేశారు. ఆ తర్వాత కూలీలు ఉన్న ప్రాంతం వరకు గొట్టాన్ని పంపించి కార్మికలను బయటకు తీసుకువచ్చారు. వారిని బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య చికిత్స అందించేందుకు తరలించారు. ఇందుకోసం ఇప్పటికే సిల్క్యారాకు 30 కిలోమీటర్ల దూరంలో 41 పడకలతో తాత్కాలిక వార్డ్‌ను సిద్ధం చేశారు. కూలీలను తరలించేందుకు సొరంగం వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. అంబులెన్స్‌లు వెళ్లేందుకు వీలుగా రోడ్లను మెరుగుపర్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారిని వాయు మార్గంలో తరలించేందుకు చినూక్ హెలికాప్టర్లను కూడా సొరంగం వద్ద సిద్ధంగా ఉంచారు.

# కామారెడ్డిని దేశం గమనిస్తోంది

## తెలంగాణ దశదిశను మార్చే తీర్పు ఇవ్వాలి

## భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



కామారెడ్డి,నవంబర్28 తెలంగాణ దశ దిశను మార్చే తీర్పును కామారెడ్డి ప్రజలు ఇవ్వాలని.. ఇక్కడి తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం మాటలు నమ్మి మోసపోవద్దని.. గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. కామారెడ్డి ప్రజల తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసింది ఏమీ లేదని విమర్శించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా వైశ్యులను కేసీఆర్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు.ఈ క్రమంలోనే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందన్న ఆయన.. గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే.. వారి కుటుంబానికి రూ.10 లక్షలు, పిల్లల చదువుకు సాయపడేలా హస్తం పార్టీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో రేవంత్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రేవంత్ పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఓటుకు రూ.పది వేలు ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న రేవంత్.. ఆదమరచి కేసీఆర్‌కు ఓటు వేస్తే రూ.కోట్ల విలువైన భూములను కొల్లగొడతాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డిలో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డి ప్రజలు గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే 10 సభల్లో పాల్గొనగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 23 సభల్లో, ప్రియాంక గాంధీ 26 సభల్లో పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 55 సభలకు హాజరు కాగా.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ 10 సభల్లో పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 3 సభల్లో, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భగేల్ 4 సభల్లో పాల్గొని ప్రచారం చేశారు.

# కాంగ్రెస్ బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తోంది

- కర్ణాటక ప్రజల సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇస్తున్నారు
-బీజేపీ పార్టీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్,నవంబర్28: కాంగ్రెస్ బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కౌలు రైతులకు రైతు భరోసా అనేది సాధ్యం కాదని చెప్పారు. సాధ్యం కాదని తెలిసీ రైతుభరోసా ఇస్తామని చెప్పి బీఆర్?ఎస్, కాంగ్రెస్ రైతులను మోసం చేస్తోందని అన్నారు. గత మూడు రోజులుగా బీజేపీ జాతీయ నాయకత్వం మోదీ, అమిత్ షా, నడ్డా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొన్నారని.. ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని ఆ పార్టీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. మోదీపై ప్రజలకు అపారమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని వచ్చే ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెయిడ్ సర్వేలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బూటకపు హామీలతో మోసం చేస్తోందని విమర్శించారు. కౌలు రైతులకు రైతు భరోసా అనేది సాధ్యం కాదని చెప్పారు. సాధ్యం కాదని తెలిసీ రైతు భరోసా ఇస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని.. కేసీఆర్ అబద్ధపు మాటలు, వాగ్ధానాలు విని విని ప్రజలు విసిగిపోయారని అన్నారు. వేలం పాట మాదిరిగా పోటీ పడి బీఆర్ఎస్, కాంగ్రెస్ పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంభందించిన ఆమోదయోగ్యమైన హామీలనే బీజేపీ ఇచ్చిందని చెప్పారు. అప్పుల కుప్పగా మారిన తెలంగాణ అదోగతి పాలు కావద్దంటే బీజేపీకు ఓటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ప్రజల సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇస్తున్నారని.. కర్ణాటక ప్రభుత్వం కాంగ్రెస్?కు ఏటీఎంగా మారిందని అన్నారు. బీజేపీకు ఓటు వేయాలని బీసీలు, ఎస్సీలు, మహిళలు నిర్ణయించుకున్నారని అన్నారు.

# గత పాలకులకు, నేటి జగన్ పాలనకు తేడా గుర్తించాలి

- సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రులు
-అది పవన్ కళ్యాణ్‌కు తెలియదా: మంత్రి సీదిరి అప్పలరాజు
-అన్ని వర్గాలు, కులాలకు సమానత చేకూర్చారు
-డిప్యూటీ సీఎం రాజన్న దొర
-అందుకే విశాఖ పరిపాలనా రాజధానిగా నిర్ణయం
-మంత్రి గుడివాడ అమర్నాథ్
-వ్యవస్థలను అన్నింటినీ సరిద్దిద్దారు జగన్
-మంత్రి ధర్మాన ప్రసాదరావు



అమరావతి,నవంబర్28 ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సాధికారత దిశగా నడిపించిన వైనాన్ని, వారికి చేసిన మేలును వివరించడానికి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర మంగళవారం విజయనగరం జిల్లాలో నెల్లిమర్లలో జరిగింది. నెల్లిమర్లలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరగింది. మంత్రులు సీదిరి అప్పలరాజు, రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి తదితరులు హాజరయ్యారు. వైజాగ్‌లో జగన్ ఇల్లు కడుతున్నరట%ొా% అది జగన్ ఇల్లు కాదని పవన్ కళ్యాణ్ తెలియదా అంటూ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. అది ప్రభుత్వ ఆస్తి%ొా% అది కూడా తెలీక పవన్ మాట్లాడుతున్నాడని మంత్రి మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏనాడైనా మత్స్యకారులకు మంచి చేశాడా అంటూ ప్రశ్నించారు. విలువలు లేని రాజకీయ నాయకులు కూటమిగా వస్తున్నారు.. జాగ్రత్త అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి సింహంలా సింగిల్‌గా వస్తున్నాడన్నారు. ప్రజలు మళ్ళీ జగన్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నామని మంత్రి సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల జీవన సరళి మారిందని, పరిస్థితులు మెరుగు పడ్డాయని డిప్యూటీ సీఎం రాజన్నదొర పేర్కొన్నారు. గత పాలకులకు.. నేటి జగన్ పాలనకు తేడా గుర్తించాలన్నారు. సామాన్యులను గుర్తించి రాజ్యాంగ అధికారం సీఎం జగన్ అప్పగించారని మంత్రి తెలిపారు. అన్ని వర్గాలు, కులాలకు సమానత చేకూర్చారని చెప్పారు. గతం ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోయారని విమర్శించారు. అన్ని వర్గాలను, సామాన్యులను, ఓటు బ్యాంకుగా గత పాలకులు వాడుకున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎలా మోసపోయారో చూశామన్న ఆయన.. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కులాలు, మతాలు లేకుండా అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందన్నారు.బాబు వస్తే జాబు వస్తోందని అన్నారు%ొా% ఆయన బాబుకి మూడు శాఖల మంత్రి పదవి కట్టబెట్టారని విమర్శలు గుప్పించారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకునే మనిషి అని నిరూపించుకున్నారని.. మళ్ళీ జగన్ ముఖ్య మంత్రి అయితేనే ప్రజలకు అండగా నిలుస్తారన్నారు. ఉత్తరాంధ్ర అత్యంత వెనుకబడిన ప్రాంతమని.. విశాఖ మాత్రం కొంత అభివృద్ధి చెందిందని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఉత్తరాంధ్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని ఆయన చెప్పారు. అందుకే విశాఖ పరిపాలనా రాజధానిగా నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు. 4700 కోట్ల రూపాయలతో విమానాశ్రయం భోగాపురంలో రూపుదిద్దుకుంటుందని.. హైదరాబాద్‌లో శంషాబాద్ ఎలా అభివృద్ది చెందిందో అలాగే భోగాపురం కూడా అభివృద్ధి చెందుతోందన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, సారిపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభం కాబోతుందన్నారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో ఏవిధంగా అభివృద్ధి చెందిందో అందరికీ తెలుసన్నారు. ఇవి సరదాగా పెట్టుకున్న సభలు కాదు.. పరిపాల%జ% ఎలా సాగుతుంది.. అనేది చెప్పాల్సిన అవసరం ఉందని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. గత పాలనలో ఎలా మోసపోయారు.. పాలకులు ఎలా మోసాలు చేశారు అనేది చెప్పాల్సిన అవసరం మాపై ఉందన్నారు. మంచి పాలకులు వస్తే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని ప్రజలు ఆశపడతారని.. కానీ ప్రజలు ఆశించిన మేరకు గత పాలకులు చేయలేకపోయారని విమర్శించారు. గతంలో చంద్రబాబు పూర్తి అధికార మధంతో పాలించారని.. ఈ నాలుగున్నర ఏళ్లలో పూర్తిగా పరిస్థితులు మారిపోయాయన్నారు. వ్యవస్థలను అన్నింటినీ జగన్ సరిద్దిద్దారని.. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో విజన్ ఉంది అన్న నాయకుడు ఏం చేశాడు.. జన్మ భూమి కమిటీలు అని చెప్పి ఊరిమిద వదిలేశారని మండిపడ్డారు మంత్రి ధర్మాన. జగన్ వచ్చాక అన్ని మారిపోయి.. పారదర్శకత పెరిగింది, ప్రజల జీవన విధానం మారిందన్నారు. మార్పుకు నాంది పలకడమే కాదు.. మంచి ఫలితాలు అందిస్తున్నారు జగన్ అంటూ మంత్రి చెప్పుకొచ్చారు. జగన్ విద్యా వ్యవస్థ, వైద్య వ్యవస్థల్లో సంచలన మార్పులు తెచ్చారన్నారు.

# తమిళనాడులో మంటల్లో చిక్కుకున్న బస్సు..

## సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు


బెంగళూరు,నవంబర్28: తమిళనాడులోని జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. బెంగళూరు నుంచి కేరళ వెళ్తుండగా బస్సులో మంటలు చెలరేగాయి. ధర్మపురి-సేలం జాతీయ రహదారిపై గెంగాళాపురం ప్రాంతంలో బస్సులో మంటలు చెలరేగాయి. అయితే ఆ బస్సు అందరూ చూస్తుండగానే.. మంటల్లో దగ్ధమైంది. మరోవైపు దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. ఇదిలా ఉంటే.. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసు బృందం మరియు అంబులెన్స్‌తో సహా అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే బస్సు మంటల్లో దగ్ధం కాగా.. ఆ బస్సు డ్రైవర్, కండక్టర్ ప్రమాదం జరిగిన వెంటనే కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ఘటనతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ ఘటనపై

# 'రోజ్‌గార్ యోజన'తో జాబ్ లెటర్స్

## 51,000 మందికి ప్రధాని చేతుల మీదుగా అందజేత

న్యూఢిల్లీ,నవంబర్28 ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరబోతున్న 51,000 మందికి 'రోజ్‌గార్ యోజన' కింద జాబ్ లెటర్స్ ఇవ్వబోతున్నారు. నవంబర్ 30న ప్రధాని చేతుల మీదుగా వారిందకిరి ఉద్యోగ నియామక పత్రాలను అందుకోనున్నారు. కొత్తగా విధుల్లో చేరుతున్న ఉద్యోగులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారని మంగళవారం పీఎం కార్యాలయం తెలిపింది. 'రోజ్‌గార్ మేళా'లో భాగంగా దేశవ్యాప్తంగా 37 ప్రదేశాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నియామకాలు జరుగుతున్నాయని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. రెవెన్యూ, హోం వ్యవహారాలు, ఉన్నత విద్య, పాఠశాల విద్య, ఆర్థిక సేవలు, రక్షణ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, కార్మిక-ఉపాధి శాఖల్లో వీరి నియామకం జరగనుంది. "రోజ్‌గార్ మేళా ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రధాన మంత్రి నిబద్ధత దిశగా ఒక అడుగు. ఇది మరింత ఉపాధి కల్పలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. యువతకు సాధికారత, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను అందిస్తుంది" అని ఓ ప్రకటనలో పేర్కొంది. కొత్త నియామకాలు వారి వినూత్న ఆలోచనలు, సామర్థ్యాలు దేశ పారిశ్రామిక, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిని బలోపేతం చేసే పనిలో దోహదపడతాయని, అభివృద్ధి చెందిన భారతదేశంగా మోడీ ఆశయాన్ని సాకారం చేయడంలో సహాయపడతాయని పేర్కొంది. కొత్తగా నియమితులైనవారు ఐగోట్ కర్మయోగి పోర్టల్‌లోని ఆన్‌లైన్ మాడ్యూల్ అయిన 'కర్మయోగి ప్రారంభ్' ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కూడా పొందుతారు. 800 కంటే ఎక్కువ ఈ లర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

# రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక



జైపూర్: రాజస్థాన్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రవీణ్ గుప్తా అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఆయన జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు.అనారోగ్యానికి గురైన ప్రవీణ్ గుప్తా ఆస్పత్రిలో చేరి హెల్త్ చెకప్, ఈసీజీ పరీక్షలు చేయించుకున్నారు. పూర్తి వైద్య పరీక్షల కోసం ఆయన్ను ఐసీయూకి తరలించినట్లు అని ఆసుపత్రి వైద్యుడు తెలిపారు. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1995 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ప్రవీణ్ గుప్తా రాష్ట్ర ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి కృషి చేశారు.రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 199 స్థానాల్లో నవంబర్ 25న ఎన్నికలు జరిగాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ తరుణంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అస్వస్థకు గురవడం అధికార యంత్రాంగానికి ఆందోళన కలిగిస్తోంది.

# రాష్ట్రపతికి కొత్త ఓటరు కార్డు




న్యూఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త ఓటరు కార్డు అందుకున్నారు. ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పి.కృష్ణమూర్తి స్వయంగా మంగళవారం ఇక్కడి రాష్ట్రపతి భవన్‌కు వచ్చి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ఓటరు కార్డు అందజేశారు.ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం 'ఎక్స్' (ట్విటర్) ద్వారా తెలియజేసింది. ఢిల్లీ ఎన్నికల ప్రధాన అధికారి పి.కృష్ణమూర్తి నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త ఓటరు కార్డు అందుకున్నట్లు పేర్కొంది.ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్ము గత ఏడాది జులై 25న భారత 15వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఆమె తన ఓటు హక్కును ఒడిశా నుంచి ఢిల్లీకి మార్చుకున్నారు. ఇందు కోసం ఢిల్లీ ఎన్నికల ప్రధాన అధికారి కృష్ణమూర్తి నవంబర్ 10న రాష్ట్రపతి భవన్‌ను సందర్శించి సహకారాన్ని అందించినట్లు అధికారులు తెలిపారు.

# అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తాం


## మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

(నవంబర్ 26 జనవాహిని న్యూస్) ( బంట్వారం) వికారాబాద్ జిల్లా ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రైతన్నలకు రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం సాయంత్రం వికారాబాద్, బంట్వారం మండలంలోని , కాలువని లో ఇంటిట ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తామని ఆయన అన్నారు నిరుపేదలందరికీ మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు యువ వికాసం మండలానికో ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ మల్టీ పథకాలు మేనిఫెస్టోలో పెట్టి అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే తెలంగాణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి కుటుంబ పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబానికి ఉద్యోగాలన్నీ భర్తీ చేశారని నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి వాడి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు , కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకుడు, , మొగులయ్య ,మాట్లాడుతూ, మండల కేంద్రంలోని, గత ఆరు సంవత్సరాల, ప్రారంభమైన మోడల్ స్కూల్ కు, హాస్టల్ ని ప్రారంభిస్తాం, మండల కేంద్రంలో, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, మంజూరు చేస్తామని , 12 గంటలు ఉండే , ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని, 24 గంటలు అందుబాటులో, ఉండేలా చేస్తామని,,, ఆయన అన్నాడు, మూసి వేసిన హాస్టల్, తిరిగి మళ్లీ ప్రారంభిస్తామని, మండల కేంద్రంలో మంజూరైన సోషల్ వెల్ఫేర్ హాస్టల్, తిరిగి మండల కేంద్రానికి తీసుకొస్తామని, మండల ప్రజలకు హామీ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు, సోమవారం రాత్రి , బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద పై, దాడి జరిగిన సంఘటన నిజమే కానీ, ఓడిపోతామని భయంతో దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు కాదు, డబ్బులు పంచుతున్నారని ప్రశ్నిస్తే, నాపై దాడి చేసింద్రని, సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో వైరల్, చేసుడు కాదు, నీ పై దాడి ఎందుకు జరిగిందంటే, ఏ గ్రామమైన, ఏ మండలాన్ని, అభివృద్ధి చేయలేవు, అందుకే నీపై దాడి చేశారు, అలానే నీ వ్యక్తులను పెట్టినట్టు, వికారాబాద్ లో పెద్ద ఎత్తున ర్యాలీ తీపిచ్చావు, ఓడిపోతానే నీకు భయం పుట్టింది, , అనంతరం,, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేష్ ఆదివారంలో, బి ఎస్ పి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, పవార్ శ్రీనివాస్, బంట్వరం గ్రామం నాగ్వరం తండా కు చెందిన మర్పల్లి, బి ఆర్ ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరక్టర్ పవార్ శ్రీనివాస్ మరియు, అతని అనుచారులు పారశురాం మరియు మనోహర్, పండు నాయక్, గోపాల్ నాయక్, రమేష్, వినోద్,రాజు,తదితరులు




బి ఆర్ ఎస్,పార్టీ నుండి కాంగ్రెస్, పార్టీలో చేర్యాలు, మాజీ మంత్రి వర్యులు గడ్డం ప్రసాద్ కుమార్, వాళ్లకు పార్టీ కండువా, కప్పి పార్టీలకు ఆవనం ,, పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బార్డర్లో సైనికుల, పార్టీ కోసం పనిచేస్తామని , ప్రసాద్ కుమార్ ని గెలిపించి, రేవంత్ రెడ్డి సీఎం చేసేది మా లక్ష్యం అని, వాళ్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్ ఎల్ మండల అధ్యక్షులు, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, హర్షవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, ఎంపీటీసీ పద్మ వెంకటేశం, పార్టీ నాయకుల్లో, అభిమానులు తదితరులు ఉన్నారు

# కలవచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట్ రమణారెడ్డి భావోద్వేగం



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

ఇటీవల కలవచర్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి గారు 50 లక్షల అమ్ముడుపోయినట్టు అబద్ధ ప్రచారాన్ని చేస్తూ కలవచర్ల గ్రామంలోని గుడిలో ప్రమాణం చేయాలని సవాల్ విస్తరణ జరిగింది దానికి సవాళ్లు స్వీకరించి వేణుగోపాలస్వామి గుడి నందు తడి బట్ట స్నానం చేసి ప్రమాణం చేయడానికి వెళుతుండగా గ్రామస్తులు అభిమానంతో అందరు ఒక్కసారిగా మీ మీద మాకు నమ్మకం ఉంది ఎవరో అన్నారని మీరు బాధపడద్దని దమ్ముంటే నీమీద ఆరోపణ చేసిన వారే ముందుగా ఇక్కడికి వచ్చి ప్రమాణం చేయాలని చెప్పుతూ అడ్డుకోవడంతో ఒకసారిగా రమణ రెడ్డి గారు భావోద్వేగాని గురవడం జరిగింది మీరందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని మాట ఇచ్చి చేయి గుర్తుకు ఓటేయాలని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది

# మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళ్తున్నది... ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28. జనవాహిని న్యూస్. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్థంతి పురస్కరించుకొని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన అసమాన సేవలను, సంస్కరణలను ఈ సందర్భంగా కొనియాడారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల అభ్యున్నతికై కృషి చేసి ఒక గొప్ప సామాజిక సేవకునిగా, సంఘసంస్కర్తగా అనేక విప్లవాత్మకమైన మార్పులను ఆనాడే తీసుకువచ్చిన మహనీయుడు అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, ఎంతో పోరాడిన జ్యోతిరావు పూలే మరియు వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. అనేక విద్యాసంస్థలను ప్రారంభించి చదువుతోనే ఏదైనా సాధించవచ్చు అని ఆనాడే విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేశారన్నారు. నాడే వారు బీసీ లంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ క్లాస్ అని నిరూపించారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిని వారి ఆదర్శాలను తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలను అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానాలను, హెూదాలను, అవకాశాలను కల్పించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలను కొనసాగిస్తామని వారి మార్గంలో ఈ ప్రభుత్వం పయనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు మేస చంద్రశేఖర్ వాసగిరి విజయ భాస్కర్, నంద్యాల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు పార్థుడు, కిరణ్, లక్ష్మీనారాయణ, కాల్వ నాగరాజు, రామచంద్రుడు,కత్తి శంకర్, కారు రవి కుమార్, మునయ్య, శ్రీరాములు, రహంతుల్లా, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మా భూన్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్స్ విజయభాస్కర్, మేస చంద్రశేఖర్, సమ్మద్, వైసీపీ నాయకులు మునయ్య, అమృత రాజ్ ,కాల్వ నాగరాజు, గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, పార్థుడు, కిరణ్ కుమార్, రహంతుల్లా, శ్రీరాములు, విజయేశ్వర్ రెడ్డి,



కత్తి శంకర్, గోరే, టైలర్ శివ, కారు రవికుమార్ ,రమేష్, పైలట్, లోకేష్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం పోలీస్ కమిషనరేట్






పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రామగుండం పోలీస్ కమిషనరేట్, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పన్నూరు గ్రామంలో గల శ్రీ సత్య ఫంక్షన్ హాల్ నందు ఈనెల 30వ తారీఖున జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బందోబస్తు నిర్వహించడానికి మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి వచ్చిన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి శ్రీ గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాసరావు గారు సిబ్బంది అందరికీ బ్రీఫింగ్ చేయడం జరిగినది. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తమ తమ విధులు ఏ విధంగా నిర్వహించాలి అనేది వివరంగా చెప్పడం జరిగింది. పోలింగ్ బూతులలో, రూట్ మొబైల్స్ మరియు స్ట్రైకింగ్ ఫోర్స్ ఇలా అందరి విధుల గురించి వివరిస్తూ, ఎన్నికల విధులలో అలసత్వం ప్రదర్శించకుండా, చాలా అప్రమత్తతో, సమయానుసారంగా విధులను నిర్వర్తిస్తూ ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పై అధికారులకు తెలపాలని సూచించడం జరిగింది.

# పేద ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27. జనవాహిని న్యూస్.గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వెల్లువలా కొనసాగుతున్నాయని నంద్యాల శాసనసభ సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు రైతు నగరంలో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 183వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఈ నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారునికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసి ఆర్థికభరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే దక్కిందని కొనియాడారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి జన్మభూమి కమిటీలు నేడు లేవని దళారులు, అవినీతి లేని పాలనను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, సేద్యం రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిస, వైస్ చైర్మన్ పామ్ షావలి, వార్డు వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎం కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల వెంకట శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, శివాజీ శ్రీను, రమేష్, మధు గోపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు అనిల్ అమృతరాజ్, రహంతుల్లా మరియు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

# మన ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్....

**- తోమాల శ్రీకాంత్**

**న్యాయవాది,నంద్యాల జిల్లా ప్రెసిడెంట్.**



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27. జనవాహిని న్యూస్.

మన ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ చైర్మన్/ రాజేంద్ర జె.ఎన్ గారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా యం.ఎఫ్.సీ.సీ ప్రెసిడెంట్ ప్రముఖ న్యాయవాది తోమాల శ్రీకాంత్ ఎం.ఏ.ఎల్.ఎల్.బి నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ సి.పవన్ యాదవ్ (జర్నలిస్ట్) మరియు మునగాల రమేష్ రెడ్డి సెక్రటరీగా చిత్తరి శివరాం అడ్వకేట్ మరియు సయ్యద్ ఖాదర్ వలీ యం.ఎఫ్.సీ.సీ మెంబర్స్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మరియు కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి గారు మరియు కడప మరియు నెల్లూరు జిల్లా యం.ఎఫ్.సీ.సీ ప్రెసిడెంట్ తిరువీధి జయరాములు గారు ఎక్స్ ఎమ్మెల్యే హైకోర్టు అడ్వకేట్ వారి సహకారంతో కర్నూలు జిల్లా శ్రీశైలం జోనల్ ఇన్చార్జిగా ఈసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా యం.ఎఫ్.సీ.సీ దరివేముల శ్రీను బిజెపి నాయకుడు(లీడర్) ను ఎన్నుకోవడం జరిగింది. శ్రీశైలం కు సినిమా మరియు టీవీ సీరియల్స్ షూటింగ్స్ వెళ్ళు వారు శ్రీను గారిని సంప్రదించగలరు.

# సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం..



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28. జనవాహిని న్యూస్.

ప్రముఖ శైవ క్షేత్రం లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన కొత్తూరులో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన బృందాలు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామపురవీధుల గుండా నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం దేవస్థానం కార్య నిర్వహణాధికారి యం.రామకృష్ణ సహకారంతో ఆలయ కళ్యాణ మండపము నందు హిందూ ధర్మ సమ్మేళనం సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బేతంచర్ల మండలం బుక్కాపురం గ్రామం నందు గల భగవత్పాద ఆశ్రమము పీఠాధిపతి శంకరానందగిరి స్వామి హిందూ బంధువులను ఉద్దేశించి హిందూ సనాత ధర్మం ధర్మమును భావితరాల వారికి అందించుట ప్రతి వ్యక్తి ధర్మమని హిందూ ధర్మో పన్యాసము చేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు నాగమోహన్ రెడ్డి, మాధవరెడ్డి, దాసరి శ్రీనివాసులు, బాలిరెడ్డి, సాయి సృజన భక్త బృందములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కష్టాలు తీర్చిన మిషన్ భగీరథ...

**అభివృద్ధి చూసి ఓటెయ్యండి**

**కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపిద్దాం**

**వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (జనవాహిని న్యూస్): తెలంగాణలో మహిళల కన్నీళ్లు చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకంతో త్రాగునీరు అందించారని వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం నాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని దన్నారం, వెంకటాపూర్ తండా, రాజీవ్ నగర్ కాలనీ, అలంపల్లి, శివరాం నగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు డాక్టర్ ఆనంద్ కు పూల మాలలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ నీరు కోసం మహిళలు పడ్డ కష్టాన్ని చూసినా ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ తో త్రాగునీరు అందించి మహిళలకు నీళ్ళు తుడిచారని, మరోసారి దీవించండి కెసిఆర్ సార్ హయాంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేసుకుందాం అన్నారు.తండాల యొక్క తంటాలు తీర్చి గ్రామపంచాయతీలుగా గుర్తించిన కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.గిరిజన బిడ్డలకు రిజర్వేషన్ లు పెంచిన కెసిఆర్ సార్ పాలనలోనే పైలంగా ఉంటామన్నారు. దున్నేటప్పుడు దూళ్ళల్లా మేసేటప్పుడు ఎడ్లల్లా అన్నట్టూ కాంగ్రెస్ వాళ్లు గెలిచినప్పుడు అందుబాటులో ఉండకుండా అభివృద్ధి చేయకుండా కష్టాల్లో వికారాబాద్ లో లేని మాజీ మంత్రి ఎలక్షన్ రాగానే అవాస్తవాలు చెప్తూ నాటకాలు చేసే చేతకాని మాజీని వికారాబాద్ ప్రజలు ఈసారి కూడా నమ్మాల్సిన అవసరం లేదన్నారు.పారదర్శకంగా ఇంటింటికీ వచ్చి సంక్షేమ పథకాలు అందించానని, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,లంక పుష్పలత రెడ్డి, కాంతి రెడ్డి, కౌన్సిలర్ మేక పావని శేఖర్ రెడ్డి వికారాబాద్ కౌన్సిలర్లు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎంపిపి, వైస్ ఎంపిపి



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు ) చిగురుమామిడి,మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో మండల ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి లు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు, మహిళలు, పార్టీ శ్రేణులు హాజరయ్యి ఇంటింటికి తిరిగి కారు గుర్తుపైన ఓటువేసి ఎమ్మెల్యే గారిని మూడోసారి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని ఓటర్లని అభ్యర్థించారు.ఈ సందర్బంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి కృషితో సీతారాంపూర్ గ్రామం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఎమ్మెల్యే గారిని గెలిపించుకుని మరింత అభివృద్ధి ని సాదించుకోవాలని ఈనెల 30వ తేదీన కారు గుర్తును మరిచిపోవద్దని ప్రజలకు సూచించారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య,వార్డు సభ్యులు మ్యాకల రజిత,రైతు కో –ఆర్డినేటర్ శ్యామకూర మహేందర్ రెడ్డి, ముస్కుల సుధాకర్ రెడ్డి, ఒంటెల ఇంద్రసేన రెడ్డి,యువజన విభాగం అధ్యక్షులు చిట్టెల మహేష్, ఉపాధ్యక్షులు ముసాపురి అశోక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మొలుగు సదానందం,మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, గొల్లపల్లి అరుణ, మాజీ వైస్ ఎంపిపి ఆకవరం మఠం భవాని, కరీంనగర్ డైరీ చైర్మన్ ముస్కుల నిర్మల, సంధి స్రవంతి, రజిని,కల్పన,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిని మనోజ్, విద్యార్థి నాయకులు కనగండ్ల అజయ్, ముస్కుల అవినాష్ రెడ్డి,బొట్ల రాజు, చిట్టెల రత్నాకర్,ఆకాష్, కృష్ణ, రమేష్ విశాల్, విష్ణు,పవన్,రాజు, పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

# మోక్షదాయకం... అరుణగిరి దర్శనం..!



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27. జనవాహిని న్యూస్. తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై జిల్లాలో ఉన్న అరుణాచలంలో శివుడు అగ్నిలింగంగా అవతరించిన పవిత్ర ప్రదేశం తిరువణ్ణామలై (అరుణాచలం) చూసి తీరాల్సిన పుణ్యక్షేత్రం అంటారు భక్తులు. పంచ భూత స్థలాల్లో ఒకటిగా ప్రపంచంలోని అతిపెద్ద ఎనిమిదో హిందూ దేవాలయంగానూ పేరొందిన అరుణాచలేశ్వర ఆలయంలోని పరమశివుణ్ణి దర్శించుకుని గిరి ప్రదక్షిణ చేస్తే ముక్తి లభిస్తుందన్న నమ్మకంతో "కార్తీక పౌర్ణమి" సందర్భంగా అరుణ గిరి ప్రదక్షిణ భరణి దీప దర్శనం ను నిత్యం శైవ క్షేత్రాలకు కూరగాయలు వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ దంపతులు అరుణాచలానికి వెళ్లి దర్శించుకున్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని సందర్శించిన దేవాదాయశాఖ ఆర్.జె.సి.



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27. జనవాహిని న్యూస్. ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమును దేవాదాయశాఖ తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ సత్యనారాయణ మూర్తి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాలు, శేష వస్త్రములతో సన్మానించి, ప్రసాదము వితరణ చేశారు. ఆలయ ప్రాశస్త్యం అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# బస్సు వేస్తేనే ఓట్లు అడగండి...!

**వయోవృద్ధులు ఆటో చార్జీలు**

**చెల్లించలేక అవస్థలు డాక్టర్ బక్కయ్య ఆవేదన**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27(జనవాహిని న్యూస్): ఎన్నికలు వస్తే పల్లె జనం గుర్తుకొస్తారు.. పల్లెల్లో జనం పడుతున్న పాట్లు నాయకులకు కనిపించావు. చిన్న చిన్న సమస్యలు పరిష్కరించలేని నాయకులు అభివృద్ధి ఎలా చేస్తారు. జనం పై చిత్తశుద్ధి ఉన్న నాయకులు చిన్న సమస్యలపై దృష్టి సారించండి అప్పుడే గ్రామాలకు వచ్చి ఓట్లు అడగండి... అంటూ వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూరు గ్రామానికి చెందిన డాక్టర్ బక్కయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అప్పుడు కోట్లు ఖర్చు చేసి ఓట్లు వేయించుకోవడం కాదు. దశబ్దాల చరిత్ర ఉన్న పట్లూరు గ్రామానికి ఒక్క బస్సు సర్వీసు లేకపోవడం దారుణమన్నారు గర్భిణీ స్త్రీలు బాలింతలు వయోవృ ద్ధులు దివ్యాంగులు చిన్న చిన్న అవసరాల కోసం పట్టణాలకు పల్లెలకు మండల కేంద్రానికి వెళ్లిన ఆటో వాళ్లకు డబ్బులు ఇచ్చి వెళ్లవలసిన గత్యంతరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామానికి బస్సు సర్వీస్ లేకపోవడంతో ఆటో ఆటో వాళ్లకు అధిక డబ్బులు చెల్లించి బాడకు తీసుకుపోవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పెన్షన్ ఇతర అవసరాల కోసమే అధికంగా ఖర్చు అవుతుందని అన్నారు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం బిఎస్పి పార్టీల నాయకు లు ఓట్లాడగనికే ఊర్లలో వస్తున్నారని అది చేస్తున్నాం..

ఇది చేసాం అని గొప్పలు చెప్పడం కాదు చేతనైతే ఎప్పుడు బస్ సర్వీస్ వేసి ఊర్లో ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు చిన్న పని కోసం ఆటో వాళ్లకు 300 రూపాయలు చెల్లించుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇన్నేళ్లుగా ఎంత చిన్న పని పూర్తి చేయని నాయకులను జనం ఎలా విశ్వసిస్తారని ప్రశ్నించారు ఇప్పటికైనా ఎన్నికల్లో పోటీ చేస్తే నాయకులు బస్సు సర్వీస్ పై దృష్టి సారించి డాక్టర్ బక్కయ్య డిమాండ్ ను స్వీకరిస్తారని ఆశిద్దాం...

# ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (జన వాహిని న్యూస్):ఎన్నికల విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు .సాధారణ శాసనసభ ఎన్నికలలో భాగంగా వికారాబాద్ జిల్లాలో పిఓ లు, ఏపీఓ లు, ఓపిఓ ల రెండవ ర్యాండమైజేషన్ లో ఎన్నికల విధులకు కేటాయించబడిన ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని ఈనెల 29 వరకు వినియోగించుకోవాలని సూచించారు.

# బాస్ బకెట్ బిర్యాని సెంటర్ ప్రారంభం

**నాణ్యమైన ఆహారం అందజేత**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (జనవాహిని న్యూస్): వికారాబాద్ పట్టణంలోని చందన బ్రదర్స్ ఎదురుగా బాస్ బకెట్ బిర్యానీ సెంటర్ ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని చౌక ధరలో అందజేయాలని ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు బిర్యాని సెంటర్ పరిశుభ్రత పాటించి మంచి భోజనాన్ని అందజేయాలని అన్నారు ఈ బిర్యానీ సెంటర్లో అన్ని రుచికరమైన వంటకాలను అందిస్తారని అన్నారు ఈ సెంటర్ యాజమాన్యం రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

# కొత్తూరులో సంతానలక్ష్మి పూజ..

**- 2000 మందికి సామూహిక వడిబియ్యం కార్యక్రమం.**

**- ఆలయ ఈవో యం. రామకృష్ణ.**



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27. జనవాహిని న్యూస్. ప్రముఖ శైవ క్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము, మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీకమాసము పౌర్ణమిని పురస్కరించుకుని సంతాన లక్ష్మిపూజ, సామూహిక వడిబియ్యం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ ఈవో యం.రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అభిషేకము, అర్చన లు నిర్వహించి అనంతరం కళ్యాణ మండపము నందు సంతానలక్ష్మి పూజ నిర్వహించారు. అనంతరం సంతానము లేని మహిళలకు సుమారు 2000 మందికి సామూహిక వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో భారీగా మద్యం స్వాధీనం...

**రెండు వాహనాలు ఆటో సీజ్**

**బిజెపి బి ఆర్ ఎస్ నాయకుల వాహనాలుగా అనుమానం**

**ఎక్సైజ్ పోలీస్ అదుపులో ఇద్దరు వ్యక్తులు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (జనవాహిని న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు ముందు రోజు వికారాబాద్ జిల్లాలో భారీగా మద్యం పట్టుబడింది వికారాబాద్ నుంచి గ్రామాలకు వాహనాల్లో మద్యాన్ని తరలిస్తుండగా ఎన్నికల నిఘా అధికారులు మద్యాన్ని పట్టుకొని వికారాబాద్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు ఈ మద్యం కాంగ్రెస్ బిజెపి బిఆర్ ఎస్ పార్టీలకు చెందిన నాయకులు వాహనాల్లో తరలించినట్లు తెలుస్తోంది కారు నంబర్ టి ఎస్ 34 సి4250 గల వాహనంలో ఎన్నికల నిఘా అధికారులు 62 లీటర్ల బీర్లు 8 లీటర్ల ఆల్కహాల్ను పట్టుకున్నారు అనంతరం మద్యాన్ని వాహనాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు ఈ వాహనం మద్యం బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఒక వ్యక్తిదిగా తెలుస్తుంది అలాగే వికారాబాద్ నుండి నవాబుపేటకు మద్యాన్ని తరలిస్తుండగా ఎన్నికల నిఘ అధికారులు పట్టుకున్నారు మండల కేంద్రంలో ఎస్సై భరత్ భూషణ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా వట్టి మినే పల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వాహనంలో 58 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు ఒక వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు మద్యాన్ని తరలించినట్లు తెలుస్తోంది

# రామగుండం పోలీస్ కమిషనరేట్



కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్లి

పెద్దపల్లి: రామగిరి:(జనవాహిని స్టాప్ రిపోర్టర్ రమేష్).రామగుండం పోలీస్ కమిషనరేట్, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెంటినరీ కాలనీ లో ఆదివారం మంథని సీఐ జి సతీష్ గారి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది. ఈనెల 30వ తారీఖున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగక ుండా ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా, శాంతి భద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరణం లో ఎలక్షన్స్ సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో మంథని సిఐ శ్రీ జి సతీష్ గారు, రామగిరి ఎస్ఐలు కటికే రవి ప్రసాద్, దివ్య, మంథని ముత్తారం ఎస్సై ఏ మధుసూదన్ రావు, మంథని ఎస్ఐ లు కిరణ్, రాణి , కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది మరియు రామగిరి పిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# హస్తం మన నేస్తం



మేడ్చల్ జిల్లా, కాప్రా జనవాహిని న్యూస్: నవంబర్ 26 ఆదివారం:– జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్త కొండ ఇందిర శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు ఆధ్వర్యంలో నేడు గబ్బిలాల పేటలో ఇంటింటికి తిరుగుతూ హస్తం మన నేస్తం అంటు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో ప్రజలందరూ గెలిపించాలని ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# మలహార్ రావు మండలం మల్లారం గ్రామంలో భారీ చేరికలు దాదాపు 120 మంది మహిళలు, యువకులు బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది

పెద్దపల్లి :రామగిరి : (జన వాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) మల్లారం మరియు చిన్నతూండ్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేసి ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన చల్ల...గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరిన బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి గారు.బ్యాలెట్ బాక్స్ లో సీరియల్ నెంబర్ ఒకటి (1) మీద నొక్కి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించండి.

# సంపాదకీయం

## తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనకు టెస్ట్

తెలంగాణ ఎన్నికలకు రంగం సిద్దం అయ్యింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనపై ప్రజల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా వ్యతిరేకత ఏర్పడ్డ నేపథ్యంలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు ఎటు తీర్పు ఇవ్వబోతున్నా రన్న ఆసక్తి దేశమంతా నెలకొంది. టిఆర్ఎస్ కాస్తా బిఆర్ఎస్‌గా మారిన నేపథ్యంలో జరుగుతున్న తొలి ఎన్నికాలు కావడంతో అనేక అంశాలు ఈ ఎన్నికల్లో ప్రచారంలో ముందున్నాయి. అన్నింటికి మించి బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే అన్న వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లింది. దీంతో బిజెపిపై ఉన్న అభిమానులు సైతం దీనిని జీర్ణించుకోలేక పోతున్నారు. రైతుబంధు విషయంలో జరిగిన డ్రామాలను కూడా ప్రజలు ఈసడించుకుంటున్నారు. చివరి నిముషం వరకు అనుమతి ఇవ్వడం, తరవాత అనుమతి నిరాకరించడం, ఆ నెపాన్ని కాంగ్రెస్‌పైకి నెట్టడం అంతా ఓ ఎన్నికల ఎత్తుగడగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కావాలనే ఇలా చేశారన్నది మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అర్థం అయ్యింది. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు క్షణాల్లో సమాచారం చేరుతోంది. ఇకపోతే నిరుద్యోగులు పడినన్ని కష్టాలు గతంలో ఉమ్మడి పాలన లో కూడా పడలేదు. ఉద్యోగ నియామకాలు చేయకున్నా లక్షా 30 వేల ఉద్యోగాలు నియమించామన్న బుకాయింపు నిరుద్యోగులను ఆగ్రహానికి గురిచేస్తోంది. ఎక్కడెక్కడ ఎన్ని ఉద్యోగాలు నియమించారో చెప్పకుండా బుకాయింపు సమాధానాలు ఇస్తున్నారు. చిత్తశుద్ది వుంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ సక్రమంగా సాగేది. డిఎస్సీ అయితే లేనేలేదు. టీచర్ల బదిలీల ప్రహసనం ఎంత చెప్పుకున్నా తక్కువే.



అన్నింటికి మించి సిఎం ప్రజలతో కలవాల్సిన అవసరమేముందన్న మంత్రి కెటిఆర్ తలబిరుసు సమాధానం ప్రజలకు జీర్ణించు కోలేనిదిగా ఉంది. ప్రజాస్వామ్యంలో సిఎం ప్రజలను కలవడం అన్నది జరగాలి. కానీ పదేళ్లుగా కెసిఆర్ అలాంటి వాటికి దూరంగా ఉన్నారు. అంతెందుకు జర్నలిస్టులకే కలిసే అవకాశం లేదు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర రెడ్డి, వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడుల జమానాల్లోనూ ఇంతటి దౌర్భాగ్యం పట్టలేదు. జర్నలిస్టులకు వైఎస్ హయాంలో ఇచ్చిన భూమిని బదలాయించాలని సుప్రీం తీర్పు ఇచ్చినా బుట్టదాఖలు చేసిన నిరంకుశ విధానాలను మర్చిపోలేం. అభివృద్ధి గురించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు..గతంలో బ్రిటిషర్లు, నిజాంలు కూడా అభివృద్ధి చేశారు. కానీ వారిని తరిమికొట్టిన చరిత్ర ఈ దేశానిది. తెలంగాణలో ఆత్మగౌరవం దెబ్బతింటే తిరుగుబాటు చేసిన చరిత్ర ఉంది. నిజాం నిరంకుశంపై అంకుశం దింపారు. ఇది కెసిఆర్ గుర్తించినట్లు లేదు. తెలంగాణ వస్తే నిజంగా ఒక బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా ఆశపడ్డారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. గోబెల్స్ ప్రచారాన్ని మించి ప్రచారా ల్లో కెసిఆర్, ఆయన వందిమాగధులు అబద్దాలను ప్రచారం చేస్తూ వచ్చారు. గత తొమ్మిదిన్నరేళ్ళుగా రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు మేలు చేయడంలో విఫలమయ్యింది. అబద్దాల పునాదుల మీద పరిపాలన చేపట్టారు. నిజాలు ప్రజలకు తెలియకుండా సచివాలయానికి, ప్రగతిభవన్‌కు జర్నలిస్టులను, ప్రజలను, ఎన్నికైన ప్రజాప్రతనిధులను దూరం పెట్టారు. అన్నింటికి మించి రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన, అబద్దాల హోరు మార్మోగింది. ఎమ్మెల్యేలు అందినకాడికి దోచుకుంటున్నారు. ఇసుకు, మట్టి, గ్రానైట్ వంటి దోపిడీలకు లెక్కలేకుండా పోయింది. రాష్ట్రంలో అసమర్థత, అప్రజాస్వామిక, అహంకారపూరిత పరిపాలన తాండవిస్తోంది. కేసీఆర్ ఆడినన్ని అబద్దాలు దేశంలో ఏ రాజకీయ నాయకుడు ఆడి వుండడు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తా లేకపోతే నా తల నరుక్కుంటాను అనే ఒక పెద్ద అబద్ధంతో మొదలుపెట్టి, ఇంటికొక ఉద్యోగం, పేదలందరికి డబుల్ బెడ్రూం ఇండ్లు, కేజీ టూ పీజీ, దళితులకు మూడు ఎకరాలు, అంటూ పదేపదే అబద్దాలను ప్రచారం చేసుకున్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అంటూ అప్పుల కుప్పగా మార్చారు. వందల సంఖ్యలో పాఠశాలలను మూసేశారు. కెజి టూ పిజి ఉచిత విద్య అంటూ ప్రగల్భాలు పలికారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను కేసీఆర్ ప్రణాళిక ప్రకారం ధ్వంసం చేసి, ప్రేవేట్ విద్యకు పెద్దపీట వేశారు. ప్రైవేట్ ఫీజుల దోపిడీపై తల్లిదండ్రులు ఆందోళన చేపడితే కనీసం జవాబు లేదు. ఫీజుల మోతలు తగ్గలేదు. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం ప్రభుత్వ విద్యా నాణ్యతలో దేశంలో తెలంగాణ చివరి స్థానంలో ఉంది. రాష్ట్రంలో పాఠశాల విద్యను పనిగట్టుకుని నిర్వీర్యం చేశారు. మరుగుదొడ్లు లేని బడులు తెలంగాణలోనే అత్యధికంగా ఉండడం తెలంగాణలో విధ్వంసానికి గురైన విద్య పరిస్థితికి కొన్ని ఉదాహరణలుగా చూడాలి. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో సగటున 74శాతం బోధన అధ్యాపకుల ఖాళీలు ఉండడం, కేసీఆర్ గత 9 ఏళ్లలో ఒక్కసారికూడ విద్యావ్యవస్థకు సంబంధిత రివ్యూ మీటింగు పెట్టకపోవడం గమనించవచ్చు. సంవత్సరాల తరబడి వైస్ చాన్సలర్లను నియమించకపోవడాన్ని బట్టి కూడా ఆయన వైఖరి అర్థం చేసుకోవచ్చు. పేదలు పేదలుగానే ఉండాలి, మధ్యతరగతి వాళ్ళు ప్రైవేటు బడులకు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు వెళ్ళి చదువుకోవాలని ఉద్దేశ్యంతో పాలన సాగింది. విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోలేదు. ప్రైవేట్ యాజామాన్యాలపై అజమాయిషీ అనేది లేకుండా పోయింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను పట్టించుకోక పోవడం, ఊరికో దవాఖానా అంటూ ఊదరగొట్టడం చూశాం. నిజానికి మనం ఎన్ని ప్రచారాలు చేసినా క్షేత్రస్థాయిలో ప్రజలకు నిజాలు తెలిసి పోతాయన్న ఇంగితం కూడా పాటించలేదు. విద్యావైద్యరంగాలను భ్రష్టు పట్టించడమే కాకుండా బ్రహ్మాండంగా చేశామంటూ ఊదరగొట్టారు. 1200 మంది యువత ఆత్మ బలిదానం చేసుకుని తెలంగాణ సాధనకు కారణమైతే వారినే విస్మరించిన తీరు యువతలో ఆగ్రహావేశాలకు కారణమయ్యింది.సచివాలయం, ప్రగతిభవన్, అంబద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారకం అంటూ హడావిడి చేసిన ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పట్టించుకోలేదు. 2015లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును మూడేళ్ళల్లో పూర్తి చేస్తా అని ఇప్పటివరకు రూ.2600 కోట్లు ఖర్చుపెట్టి ఇంకా పూర్తి చేయలేదు. మేడిగ్గ దెబ్బతిన్నా పట్టింపు లేదు. దళితబంధు అని మూడేళ్ళల్లో రెండు శాతం కుటుంబాలకు ఇచ్చి ఎమ్మెల్యేల అవినీతికి తెరలేపారు.

# కాంగ్రెస్ ప్రకటనలపై నోటీసులు

**కర్నాటక ప్రభుత్వ ప్రకటనలపై ఈసి నజర్**

**బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఇసి నోటీసులు జారీ**

హైదరాబాద్,నవంబర్28 బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల కమిషన్ మరో షాకిచ్చింది. ఇదివరకే రైతుబంధు నిధుల విడుదల నిలిపివేల యాలని తెలంగాణ ప్రభుత్వానికి ఈసీ సూచించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజాగా బీఆర్ఎస్ కు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ నోటీసులు జారీ చేశారు. స్కాంగ్రెస్ అని సంబోధిస్తూ ప్రకటనలు ఇవ్వడంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయగా, పరిశీలించిన సీఈవో వికాస్ రాజ్ బీఆర్ఎస్ కు నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లో నోటీసులపై వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇకపోతే కర్నాటక ప్రభుత్వం తెలంగాణలో ప్రకటనలు ఇవ్వడంపైనా ఇసి స్పందించింది. వాటిని తక్షణం నిలిపివేయాలని, వివరణ ఇవ్వాలని కూడా కర్నాటక ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. తెలంగాణలో ఎన్నికలు వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఉంది. అయితే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన ఘటనపై తాజాగా ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక ప్రభుత్వం తెలంగాణలో ప్రకటనలు ఇవ్వడంపై కేంద్ర ఎన్నికల సంఘం మండిపడింది. ఎన్నికల సమయంలో పక్క రాష్ట్రంలో ప్రకటనలు జారీ చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికే వస్తుందని చెప్పింది. ఈ తప్పిదంపై మంగళవారం సాయంత్రం ఐదు గంటల్లోపు తమకు వివరణ ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. వెంటనే కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలు తెలంగాణలో నిలిపివేయాలని




ఆదేశించింది. సంబంధిత శాఖ కార్యదర్శిపై చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలని లేఖలో రాసింది. గత కొన్ని రోజులుగా తెలంగాణలో కర్ణాటకకు సంబంధించిన ప్రకటనలు వస్తున్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుఇచ్చాయి. పదే పదే ఫిర్యాదులు వస్తుండడంతో స్పందించిన ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. తమ ప్రకటనలను తెలంగాణలో ఇవ్వడంపై కర్ణాటక ప్రభుత్వం తమ నుంచి ఏ అనుమతులు పొందలేదని, కనీసం దరఖాస్తు కూడా చేసుకోలేదని ఎన్నికల సంఘం వెల్లడించింది. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు తన ప్రసంగంలో రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి ప్రస్తావించారు. 'మీరు సోమవారం టీ తాగే సమయానికి టింగ్ టింగ్ టింగ్ అంటూ రైతుల ఫోన్లకు నిధులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తాయి.' అని అన్నారు. కాగా, సోమవారం గురునానక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు ఉంది. కానీ, హరీష్ రావు సోమవా రమే డబ్బులు పడతాయని ప్రకటించారు. ఈసికి పలు ఫిర్యాదులు వెళ్లడం వాటిని పరిశీలించిన ఎన్నికల సంఘం హరీష్ రావు వ్యాఖ్యలను, పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించారని నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ రెండు రోజుల క్రితం అనుమతిచ్చిన సమయంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించ వద్దనే షరతు విధించింది.

ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ, ఎన్నికల్లో లబ్ది పొందే వ్యాఖ్యలు చెయ్యొద్దని పేర్కొంది. 2018 అక్టోబరు 5న కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులను పూర్తి చేయాలని నిర్దేశించింది. అయితే, హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ నిబంధన ఉల్లంఘించారని ప్రస్తావిస్తూ అనుమతి వెనక్కు తీసుకుంటూ ఆదేశాలిచ్చింది.

# బీహార్‌లో సెలవుల రగడ

**హిందూ పండగలకు సెలవుల్లో కోత - నితీశ్ ప్రభుత్వ తీరుపై బిజెపి ఆగ్రహం**

ట్నా,నవంబర్28: బిహార్ ప్రభుత్వం సెలవుల కుదింపు, మరీ ముఖ్యంగా హిందూ పండగలకు సెలవుల రద్దుపై తీసుకున్న నిర్ణయం దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తోంది. విద్యాశాఖ సోమవారం 2024 సెలవు జాబితా ను విడుదల చేసింది. ఇందులో ప్రధాన హిందూ పండుగలకు సెలవులను రద్దు చేయగా, పలు పండుగలకు సెలవుల సంఖ్యను తగ్గించింది. శివరాత్రి, శ్రీరామనవమి, శ్రావణ చివరి సోమవారం, తీజ్, జన్మాష్టమి, అనంత్ చతుర్దశి, భాయ్ దూజ్, గోవర్ధన్ పూజ, గురునానక్ జయంతి, కార్తీక పూర్ణిమ పండుగలకు సెలవులు రద్దు అయ్యాయి. అలాగే హోలీ, దుర్గాపూజ, దీపావళి, ఛత్ పండుగలకు సెలవులు తగ్గించారు. ముహర్రం, బక్రీద్, ఈద్ సెలవులను పొడిగించారు. అదే సమయంలో, గురుగోవింద్ సింగ్ జయంతి, రవిదాస్ జయంతి, అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవులు ప్రకటించారు. హోలీ సెలవులను మూడు రోజుల నుంచి రెండు రోజులకు, దుర్గాపూజ సెలవులను ఆరు నుంచి మూడు రోజులకు, దీపావళి, ఛత్ సెలవులను ఎనిమిది నుంచి నాలుగు రోజులకు తగ్గించారు. అదే సమయంలో, ఈద్ సెలవులను రెండు నుంచి మూడు రోజులకు, బక్రీద్‌ను రెండు నుంచి మూడు రోజులకు, ముహర్రం సెలవులను ఒక రోజు నుంచి రెండు రోజులకు పెంచారు. అయితే బీహార్ ప్రభుత్వం నిర్ణయంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీయడంలో ఎప్పుడూ ముందుంటుందని విమర్శించారు. బీహార్‌లోని హిందువులు తమ మతపరమైన పండుగలను కూడా జరుపుకూడదా అంటూ నేతలు ప్రశ్నించారు. శివరాత్రి, రామనవమి, శ్రావణ చివరి సోమవారం, తీజ్, జన్మాష్టమి, అనంత్ చతుర్దశి, భాయ్ దూజ్, గోవర్ధన్ పూజ, గురునానక్ జయంతి, కార్తీక పూర్ణిమ సెలవు రద్దు చేయడం హిందువుల అణచివేతకు కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతే కాకుండా దీపావళి, దుర్గాపూజ, అతిపెద్ద పండుగ అయిన ఛత్‌కు సెలవులు తగ్గించడం దురదృష్టకరం అన్నారు. ప్రజలే ఈ నేతలకు తగిన సమాధానం చెబుతారని విమర్శించారు.



2023, 2024లో మొత్తం సెలవుల సంఖ్య 60 రోజులుగానే ఉంచారు. అదే సమయంలో, వేసవి సెలవులను 20 నుంచి 30 రోజులకు పెంచారు. వేసవి సెలవులు ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు ఉంటాయి. 2023లో వేసవి సెలవులు జూన్ 5 నుంచి 27 వరకు ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా వేసవి సెలవుల్లో మార్పులు జరిగే అవకాశం ఉంది. మే మధ్య నుంచి జూన్ మధ్య వరకు ఎండ వేడిమి ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో, ఏప్రిల్-మే మధ్యలో సెలవులు సరికాదనే వాదన వినిపిస్తోంది. విద్యా శాఖ, విద్యా హక్కు చట్టం ప్రకారం, ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 220 రోజుల బోధన తప్పనిసరి. ఉపాధ్యాయులను రాష్ట్ర ఉద్యోగులుగా ప్రకటించే పక్రియ కొనసాగుతోందని డైరెక్టర్ తెలిపారు. వీరికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సెలవులు వర్తిస్తాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్యంలోని, మైనారిటీ-ఎయిడెడ్ పాఠశాలలు, మక్తాబ్‌లు మొదలైన వాటికి సెలవులు వర్తిస్తాయి.2024లో వేసవి సెలవులు విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం పాఠశాలకు వచ్చి ఇతర విద్యా, పరిపాలన, కార్యాలయ పనులను నిర్వహిస్తారు. ఈ సమయంలో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశాలు జరుగుతాయి. గురువారం పాఠశాలల్లో రోజంతా కార్యక్రమాలు ఉంటాయని సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తెలిపారు. భోజన విరామం వరకు బోధన కొనసాగుతుంది. అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులతో పార్లమెంట్ నిర్వహిస్తారు.

## ప్రతీనెల 15వేలు..

**మళ్లీ అడ్డంగా బుక్కైన నారా లోకేష్.**

: లోకేష్ మళ్లీ దొరికేశారు. తప్పులో కాలేశారు. తప్పులు మాట్లాడడం లోకేష్ అలవాటుగా చేసుకున్నారనే దెప్పి పొడుపులు ఎంతో కాలంగా ఉన్నాయి. అందుకే ఇటీవల కాలంలో తప్పులు దొర్లకుండా మాట్లాడేందుకు లోకేష్ ప్రయత్నిస్తున్నారు.కానీ ఆవేశంగా మాట్లాడే సమయంలో మాత్రం ఏదేదో మాట్లాడుతున్నారు. నెటిజెన్లకు అడ్డంగా బుక్ అవుతున్నారు. తాజాగా అటువంటి వ్యాఖ్యలే చేసిన లోకేష్ అడ్డంగా దొరికిపోయారు.సుదీర్ఘ విరామం తర్వాత లోకేష్ పాదయాత్రను పునః ప్రారంభించిన సంగతి తెలిసిందే. చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ తొమ్మిదిన రాజోలు నియోజకవర్గం లోకేష్ పాదయాత్రను నిలిపివేశారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ లభించడంతో ఈనెల 27న ఆగినచోటే పాదయాత్రను పునః ప్రారంభించారు.

# తెలంగాణలో పథకాలతో ప్రజలకు బిఆర్ఎస్ వల

- మధ్య తరగతిని ఆకట్టుకునేలా వడ్డీ మాఫీ పథకం
- పథకాలను విస్తృతంగా ప్రచారం చేసిన బిఆర్ఎస్

హైదరాబాద్,నవంబర్28 :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపునకు చేరింది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం పరిసమాప్తం అయ్యింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ తమ వాగ్దానాలను ప్రధానంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా అధికార పార్టీ బీఆర్ఎస్ నేతలు, మంత్రులు ఓట్ల కోసం కొత్త కొత్త హామీలు ఇచ్చాన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాల గురించి చెబుతూనే, వాటికి తోడు వివిధ వర్గాల కోసం కొత్త పథకాలను అమలు చేస్తామంటూ మామీలు గుప్పించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్యాసింజర్ ఆటోలకు పర్మిట్ ఫీజు మాఫీ అని ప్రకటించగా, మంత్రి హరీశ్ రావు గిరిజన బంధు గురించి చెప్పారు. మంత్రి కేటీఆర్ గల్ఫ్ పాలసీ గురించి, గృహలక్ష్మి పథకాలు తేనున్నట్లు చెప్పారు. ఇంటికోసం తీసుకునే రుణాల్లో వడ్డీని ప్రభుత్వం భరించేలా కొత్త పథకాన్ని కెటిఆర్ ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొద్ది రోజుల క్రితం సీఎం కేసీఆర్ ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్యాసింజర్ ఆటోలకు ఫిట్ నెస్, పర్మిట్ ఫీజు రద్దు చేస్తామని చెప్పారు. ఫిట్ నెస్ ఫీజు రూ.700, పర్మిట్ ఫీజు రూ.500 రద్దు చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ఈ ప్రకటన చేశారు. ఆటో డ్రైవర్లు ఏడాదికి ఓసారి ఫిట్ నెస్ చేయించుకోవాలి. ఫిట్ నెస్ కు, సర్టిఫికెట్ ఇచ్చేందుకు మొత్తం రూ.1200 అవుతుంది. ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఆ ఛార్జీలు రద్దు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో గెలిస్తే గిరిజన బంధు ఇస్తామని మంత్రి హరీష్ రావు ప్రకటించారు. పాలకుర్తిలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణకు విశ్వ ఖ్యాతి వచ్చింది కేసీఆర్ వల్లే అని అన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే ఢిల్లీ కేంద్రంగా పరిపాలన సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారికోసం ప్రత్యేకంగా ఒక గల్ఫ్ పాలసీని తీసుకువస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అధికారంలోకి రాగానే కొత్త సంవత్సరం జనవరిలో గల్ఫ్ పాలసీని అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ప్రధానంగా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ బీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు బీమా మాదిరిగా రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా బీమా అందిస్తామని పేర్కొన్నారు. ఈ గల్ఫ్ బీమా పథకం కింద ప్రతి ఒక్క వ్యక్తికి రూ.5 లక్షల బీమా కవరేజ్ అందుతుందని తెలిపారు.

గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. సిరిసిల్ల రోడ్ షోలో కేటీఆర్ ఈ ప్రకటన చేశారు. ఇటీవల హైదరాబాద్ లోని హెచ్‌ఐసీసీలో క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థిరాస్తి శిఖరాగ్ర సదస్సు 2023 లో కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కేటీఆర్ చెప్పారు. కొత్తగా ఇళ్లు కొనాలనుకునే మధ్యతరగతి కుటుంబాల కోసం త్వరలోనే కొత్త పథకం తీసుకురాబోతున్నట్లు కేటీఆర్ తెలిపారు. లోన్ తీసుకుని ఇళ్లు కొనుక్కోవాలనుకునే మిడిల్ క్లాస్ వారి కోసం ఈ పథకాన్ని అమలు చేయాలని ఛ

# మంచి ఆచారాలను అవలంబించాలి !

తిరుమల,నవంబర్28:పూర్వం బ్రహ్మవేత్తలైన ప్రజాపతులు గొప్ప యజ్ఞం ప్రారంభించారు. దక్షప్రజా పతి యజ్ఞవాటికకు వచ్చినప్పుడు అందరూ నమస్కరించారు, ఒక్క పరమేశ్వరుడు తప్ప. పరమశివుడు సర్వాంతర్యామి అయిన వాసుదేవుడికి మాత్రమే మనస్సులో నమస్కరిస్తాడు.

ఇతరులకు నమస్కరించడు. దక్షప్రజాపతి అది అవమానంగా భావించాడు. శివుడిని దక్షుడు శత్రువులా చూడటం ప్రారంభించాడు. ఆ వివాదం శివుడి భార్య అయిన సతీదేవి శరీరత్యాగం వరకు వెళ్ళింది. దండం అనగా కర్ర

భక్తులు దేవుడి ఎదుట కర్రలాగా సాగిలపడి భక్తిని ప్రదర్శిస్తారు. ఈ పద్ధతిని సాష్టాంగ నమస్కారం అంటారు. సాష్టాంగ నమస్కారంలో ఎనిమిది శరీర భాగాలు భూమిని తాకుతాయి. అవి- నుదురు, భుజాలు, వక్షస్థలం, మోకాళ్లు, పాదాలు. నమస్కరించడంలో ఇది ఉత్తమ విధానం. భక్తుడి తప్పులు దండంతో సమసిపో తాయని పెద్దలుచెబు తారు. అలా సరిపెట్టుకోవడం యజమాని అయిన భగవంతుడి మంచి మనసుకు నిదర్శనం. పరమాత్మ ఎదుట సాష్టాంగ నమస్కారాన్ని ఆచరించడం వల్ల అహంకారం నశిస్తుంది.

జ్ఞానం లభిస్తుంది. స్త్రీలు సాష్టాంగ నమస్కారం చెయ్యకూడదు. ప్రాణి పుట్టుకకు స్థానమైన ఉదరం, స్తనభాగాలు పవిత్రమై నవి. ఆ భాగాలు నేలను తాకకుండా పంచాంగాలతో నమస్కరించడం శ్రేష్ఠమని పెద్దలం టారు. పూజనీయులతో యుద్ధం చెయ్యవలసివస్తే నమస్కార బాణాలను ప్రయోగించి వారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీ.

అర్జునుడు కురుక్షేత్ర యుద్ధ సమయంలో భీష్మ, ద్రోణ, కృపాచార్యులకు నమస్కార బాణాలను వేసి వారి అనుగ్రహాన్ని పొందాడు. సూర్యభగవానుడు నమస్కార ప్రియుడు. ప్రతినిత్యం సూర్యనమస్కారాలను ఆచరించడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుంది. ఆదిత్య హృదయం సూర్యభగవానుడిలోని వివిధ విశేష గుణాలను వర్ణించి, ఆ ప్రత్యక్ష భగవానుడికి సదా నమస్కరించ మంటుంది...




# అదానీ స్టాక్స్‌లో భారీ ర్యాలీ..

## రూ.1లక్ష కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద




దిల్లీ: అదానీ గ్రూప్ లోని 10 నమోదిత కంపెనీల షేర్లు మంగళవారం భారీగా ర్యాలీ అయ్యాయి. అత్యధికంగా 'అదానీ టోటల్ గ్యాస్' బీఎస్ఈలో 19.99 శాతం పెరిగి రూ.644.20 దగ్గర అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.తర్వాత అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ స్టాక్ ధర 19.06 శాతం పెరిగి రూ.868.15 దగ్గర ముగిసింది. అదానీ పవర్ షేరు 12.34 శాతం ఎగబాకి రూ.446.20 దగ్గర ముగిసింది. గ్రూపులోని ప్రధాన కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 8.66 శాతం పెరిగి రూ.2,423.70కు చేరింది. మొత్తంగా గ్రూపులోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.1.05 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.11.31 లక్షల కోట్లు దాటింది. గత 19 నెలల్లో గ్రూప్ స్టాక్స్‌కు ఒకరోజులో అత్యధిక లాభం నమోదైంది మంగళవారమే (2023 నవంబర్ 28) కావడం గమనార్హం. అమెరికా షార్ట్‌సెల్లర్ కంపెనీ హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూపు పై వచ్చిన ఆరోపణలపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, విశ్వసనీయతను ప్రశ్నించడానికి ఎటువంటి కారణమూ కనిపించడం లేదని సుప్రీం కోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు రాణించాయి. 'సెబీని అనుమానించడానికి మా ముందు ఎటువంటి ఆధారాలూ లేవు. అలాగే హిండెన్‌బర్గ్ నివేదికలోని అంశాలన్నిటినీ 'వాస్తవాలు'గా కోర్టు పరిగణించాల్సిన అవసరమూ లేద'ని పేర్కొంది. అదానీ-హిండెన్‌బర్గ్ అంశంలో దాఖలైన పలు కేసులపై వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

దేశీయ స్టాక్ మార్కెట్లలోని ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ మంగళవారం ఇంట్రాడేలో తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ.. అదానీ గ్రూప్ షేర్లు మాత్రం ట్రేడింగ్ ఆరంభం నుంచీ రాణిస్తూనే వచ్చాయి. ఎట్టకేలకు ఆఖర్లో వచ్చిన కొనుగోళ్ల అండతో సెన్సెక్స్ (%వావఅంవఞ%) 204.16 పాయింట్లు లాభపడి 66,174.20 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ (%చీఱట్‌ఎ%) 95 పాయింట్లు పెరిగి 19,889.70 దగ్గర ముగిసింది.

# ఉచితంగా నెట్‌ఫ్లిక్స్.. ఎయిర్‌టెల్, జియో లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్‌లు ఇవే!

**ఉచితంగా నెట్‌ఫ్లిక్స్.. ఎయిర్‌టెల్, జియో లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్‌లు ఇవే!**




ప్రముఖ టెలికం సంస్థ ఎయిర్‌టెల్, జియోలు యూజర్లకు శుభవార్త చెప్పాయి. ఉచితంగా నెట్‌ఫ్లిక్స్‌ను వీక్షించేలా ప్రీపెయిడ్ ప్లాన్ బండిల్స్‌ను అందుబాటులోకి తెచ్చాయి..

ఈ ఏడాది ప్రారంభంలో జియో సైతం ఈ తరహా రీఛార్జ్ ప్లాన్‌లను యూజర్లకు అందించగా.. ఎయిర్‌టెల్ తాజాగా సబ్‌స్క్రిప్షన్ బండిల్స్‌ను ప్రారంభించింది.

ఎయిర్‌టెల్, జియోలు దేశంలో 5జీ సేవల్ని అందిస్తున్నాయి. అయితే కస్టమర్ల కోసం ఈ రెండు సంస్థలు కలిసి నెట్‌ఫ్లిక్స్ బండిల్స్‌తో పాటు అన్‌లిమిటెడ్ 5జీ డేటాను అందిస్తుండగా.. వాటిల్లో నెట్‌ఫ్లిక్స్‌ని ఫ్రీగా వీక్షించే అవకాశం కల్పించాయి.

ఇక ఎయిర్‌టెల్ సరికొత్త రీఛార్జ్ ప్లాన్‌ల విషయానికొస్తే..84 రోజుల వ్యాలిడిటీతో రూ.1499 విలువైన ప్లాన్‌లో ప్రతి రోజు 3జీబీ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్‌ను అందిస్తుంది. 5జీ సేవలున్న ప్రాంతాల్లో పైన పేర్కొన్న ప్లాన్‌ను ఉపయోగిస్తే 5జీ కంటే ఎక్కువ డేటా పొందవచ్చు.
కొత్తగా విడుదల చేసిన ఈ ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌లో బేసిక్ నెట్‌ఫ్లిక్స్ ప్లాన్ సైతం వినియోగించుకోవచ్చు. ల్యాప్‌ట్యాప్స్, స్మార్ట్‌ఫోన్స్, ట్యాబ్లెట్, టీవీ ఇలా ఏదైనా ఒక డివైజ్‌లో ఓటీటీ సేవల్ని పొందొచ్చు. ఉచితంగా ఎయిర్‌టెల్ హలోట్యూన్స్‌ను యాక్సెస్ చేయొచ్చు.

మరోవైపు జియో అందిస్తున్న రెండు ప్లాన్‌లలో ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ వీక్షించవచ్చు. అందులో ఒక ప్లాన్ ఖరీదు రూ.1,099 ఉండగా ప్రతి రోజు 2జీబీ డేటాను వాడుకోవచ్చు. మరో ప్లాన్ రూ.1,499లో ప్రతి రోజు 3జీబీ డేటాతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు.
ఈ రెండు జియో ప్లాన్‌లలో ముందుగా చర్చించిన నెట్‌ఫ్లిక్స్ బేసిక్ సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. ఎయిర్‌టెల్ ప్లాన్ మాదిరిగానే, ఈ జియో ప్రీపెయిడ్ ప్లాన్‌లు కూడా ఒక్కొక్కటి 84 రోజుల వ్యాలిడిటీ ఉంది. జియో ప్లాన్‌లు రోజువారీ డేటా ప్యాక్‌తో పాటు అపరిమిత 5జీ డేటాను కూడా అందిస్తుంది.




ఓ ప్లేయర్ అద్భుతంగా ఆడుతూ ఉంటే.. ఆ క్రీడలో దిగ్గజాలతో పోలిక పెట్టి మాట్లాడుతూ విశ్లేషణలు సహజం. అయితే, కొన్నిసార్లు ఆ పోలిక వాళ్లకు చేకూర్చే మేలు కంటే..నష్టమే ఎక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. కొంతమంది టీమిండియా యువ క్రికెటర్ల విషయంలో ఇలాగే జరిగింది.

ప్రస్తుతం.. అంతర్జాతీయ టీ20లలో రింకూ సింగ్ అదరగొడుతున్న తరుణంలో దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనితో అతడి ఆట తీరును పోలుస్తున్నారు విశ్లేషకులు. ధోని స్టైల్లో మ్యాచ్ ముగిస్తున్న తీరుకు ఫిదా అవుతూ నయా ఫినిషర్ వచ్చేశాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

అయితే, మరికొందరు మాత్రం ఇప్పుడే ధోని వారసుడిగా ట్యాగ్ వేసి రింకూపై ఒత్తిడి పెంచొద్దనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్టు బౌలర్లపై విరుచుకుపడుతున్న రింకూపై ఇలాంటి ప్రశంసలు ఒత్తిడి పెంచే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

హార్దిక్ వారసుడంటూ..
గతంలో వెంకటేశ్ అయ్యర్, పృథ్వీ షా విషయంలో ఇలాంటి పోలికలు కొంపముంచాయంటూ వారి పేర్లను ఉదాహరిస్తున్నారు. కాగా ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటేశ్ అయ్యర్.. ఐపీఎల్ 2021లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఈ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా స్థానాన్ని భర్తీ చేయగలడంటూ ప్రశంసల వర్షం కురిసింది.

గాయాల బెడదతో సతమతమవుతున్న పాండ్యా కెరీర్ సందిగ్ధంలో పడిన సమయంలో వెంకటేశ్ అతడి వారసుడిగా భారత జట్టులో చోటు ఖాయం చేసుకోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# పాకిస్థాన్ ప్రపంచ రికార్డుకు భారీ ముప్పు

## టీ20ఐల్లోనే తొలి జట్టుగా మారనున్న భారత్?

**ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నేడు గౌహతి వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే భారత జట్టు సిరీస్ గెలవడమే కాకుండా ప్రపంచ రికార్డును కూడా సృష్టిస్తుంది.**

**భారత జట్టు పాకిస్థాన్‌ను వెనక్కునెట్టి అత్యధిక టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు గెలిచిన జట్టుగా అవతరిస్తుంది. భారత్ ఇప్పటి వరకు 211 టీ-20 మ్యాచ్‌లు ఆడగా 135 మ్యాచ్‌లు గెలిచింది. అలాగే 66 మ్యాచ్‌లలో ఓడిపోయింది. 4 మ్యాచ్‌లు టై అయ్యాయి. 6 మ్యాచ్‌లు అసంపూర్తిగా మిగిలాయి. కాగా, 226 టీ-20 ఇంటర్నేషనల్స్‌లో పాకిస్థాన్ 135 గెలిచింది. 82 ఓడిపోయి 3 మ్యాచ్‌లు టై చేసుకుంది. పాకిస్థాన్ ఆడిన 6 మ్యాచ్‌లు అసంపూర్తిగా ఉన్నాయి. మరో విజయంతో భారత జట్టు పాకిస్థాన్‌ను అధిగమించనుంది.**

**టైబ్రేకర్‌లో అగ్రస్థానం టీమిండియాదే..**

**ఒకవేళ ఈ మ్యాచ్ టై అయితే, ఫలితాన్ని నిర్ణయించడానికి టైబ్రేకర్ ఉపయోగించబడుతుంది. ఈ ఫార్మాట్ ప్రారంభంలో, టైబ్రేకర్ కోసం బాల్ అవుట్ ఉపయోగించారు. ఇప్పుడు సూపర్ ఓవర్ ట్రెండ్‌లో ఉంది. టై అయిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ టైబ్రేకర్‌లలో భారత్ విజయం సాధించింది. అదే సమయంలో, పాకిస్తాన్ తన మూడు టై అయిన మ్యాచ్‌లలో 1 టైబ్రేకర్‌ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ విధంగా టైబ్రేకర్ విజయాలు జోడిస్తే భారత్ 139, పాకిస్థాన్ 136 విజయాలు సాధించాయి. అయితే, టీ20 రికార్డు పుస్తకాల్లో విజయాలు, టైలు విడివిడిగా లెక్కిస్తుంటారు. అందువల్ల, విజయాల పరంగా పాకిస్థాన్‌ను అధిగమించాలంటే, భారత్ మరో మ్యాచ్ గెలవాల్సి ఉంటుంది.**




**సొంతగడ్డపై భారత్ అత్యధిక విజయాలు..**

**టీ-20 మొత్తంలో భారత్ పాకిస్థాన్‌తో సమానంగా ఉండవచ్చు. కానీ, హోమ్ మ్యాచ్‌ల విషయానికి వస్తే, భారత జట్టు ఇప్పటికే అగ్రస్థానంలో ఉంది. భారత్ తన సొంత మైదానంలో 52 మ్యాచ్‌లు గెలిచింది. ప్రపంచంలో ఏ జట్టు కూడా స్వదేశంలో ఇన్ని మ్యాచ్‌లు గెలవలేకపోయింది.**

**విదేశాల్లో అత్యధిక విజయాలు సాధించిన పాకిస్థాన్..**

**ప్రత్యర్థుల గడ్డపై అత్యధిక టీ20 మ్యాచ్‌లు గెలిచిన విషయంలో పాకిస్థాన్ ఇప్పటికీ భారత్ కంటే స్వల్ప తేడాతో ముందంజలో ఉంది. ఇప్పటివరకు విదేశాల్లో పాకిస్థాన్ 84 టీ-20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 47 గెలిచి 32 ఓడిపోయింది. ఇక భారత జట్టు విషయానికి వస్తే 74 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో భారత్ 45 గెలిచి 25 ఓడింది. ప్రత్యర్థి జట్లపై పాకిస్తాన్ కంటే భారత్ 10 మ్యాచ్‌లు తక్కువగా ఆడింది. అయితే కేవలం 2 విజయాలు మాత్రమే వెనుకంజలో నిలిచింది.తటస్థ వేదికలైన యూఏఈలో పాకిస్థాన్ అత్యధిక విజయాలు సాధించింది. తటస్థ వేదికలపై అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడి గెలిచిన రికార్డు పాకిస్థాన్‌కు ఉంది. పాకిస్థాన్ తటస్థ వేదికలపై 105 టీ-20 మ్యాచ్‌లు ఆడి 64 గెలిచింది.**

# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా



**గౌహతి వేదికగా మూడో టీ20లో ఆస్ట్రేలియా-భారత్ జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కాగా ఈ మ్యాచ్‌కు టీమిండియా ముఖేష్ ?కుమార్ దూరమయ్యాడు.**

**అతడి స్థానంలో అవేష్ ఖాన్ తుది జట్టులోకి వచ్చాడు. మరోవైపు ఆస్ట్రేలియా ఏకంగా నాలుగు మార్పులతో బరిలోకి దిగింది. జట్టులోకి ట్రావిస్ హెడ్, ఆరోన్ హార్డీ, కేన్ రిచర్డ్‌సన్, బెహ్రెన్‌డార్ఫ్ వచ్చారు.**

**తుది జట్లు**

**ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్, మాథ్యూ వేడ్ (కెప్టెన్), నాథన్ ఎల్లిస్, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, తన్వీర్ సంఘా, కేన్ రిచర్డ్‌సన్**

**భారత్: యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకూ సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ**

# లేడీస్ టైలర్ జంటతో షష్టిపూర్తి

## గోదావరి పరిసరాల్లో చిత్రీకరణ

రూపేష్ కథానాయకుడిగా నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'లో రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 37 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ 80 శాతం పూర్తి అయినట్లుగా మేకర్స్ తెలిపారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. లుక్ చాలా బావుందని, దర్శకుడు పవన్ ప్రభకు ఇది తొలి చిత్రమైనప్పటికీ చక్కగా డిజైన్ చేశారని, సినిమా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ.. పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రుల పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటు తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడు. ఆ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. కొంత టాకీ, ఇంపార్టెంట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉంది. ఆ యాక్షన్ సీన్ కోసం మా హీరో రూపేష్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటు న్నారు. 'లేడీస్ టైలర్' తర్వాత రాజేంద్ర ప్రసాద్, అర్చన కలిసి నటిస్తున్న చిత్రమిది. వారిద్దరూ ఇందులో అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఓ రెట్రో ఎపిసోడ్ కూడా వాళ్లపై తీశాం. వాళ్ళిద్దరూ 30 ఏళ్ళ క్రితం ఎలా ఉండేవారో ఆ సీన్‌లో అలా ఉంటారు. యానాం సమీపంలోని తాతపూడిలో తీశాం.



# కాంతారా ప్రీక్వెల్‌లో ప్రముఖ నటులు





'కాంతార' సినిమాతో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్ శెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. కాగా ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో కాంతార ప్రీక్వెల్?గా వస్తుంది 'కాంతార చాప్టర్ -1. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కూడా విడుదల చేసింది. కాంతారను మించిన విజువల్స్ బాక్సాఫీస్ వద్ద మోత మోగించడం ఖాయమని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు రిషబ్ శెట్టి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో వివిధ ఇండస్ట్రీల నుంచి 15 మంది పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ నుంచి 15 మంది యాక్టర్లను తీసుకోబోతున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే కాంతార చాప్టర్ 1 ఘనవిజయం సాధించడం ఖాయమైపోయినట్టేనంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ప్రస్తుతానికి ఇది గాసిప్ మాత్రమే అయినా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు సినీ జనాలు. తొలిపార్టును రూ.16 కోట్లలోపే తెరకెక్కించిన రిషబ్ శెట్టి.. ప్రీక్వెల్ కోసం రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. రిషబ్ శెట్టి టీం ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు జోరుగా టాక్ నడుస్తోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు. మొత్తానికి విడుదలకు ముందే కొత్త కొత్త అప్‌డేట్స్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది కాంతార చాప్టర్ 1.

## రష్మిక ప్రధాన పాత్రలో

# ది గర్ల్ ఫ్రెండ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించబోతోన్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంటే ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రాన్ని 'చి.ల.సౌ, మన్మథుడు 2' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ఈ సినిమాని మేకర్స్ ప్రారంభించారు. చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ నివ్వగా, డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్చాన్ చేశారు. 'బేబి' సినిమాతో సంచలనాన్ని క్రియేట్ చేసిన డైరెక్టర్ సాయి రాజేష్ ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమ కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మేకర్స్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రజంట్ ట్రెండ్‌కి కావాల్సిన అన్ని అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోందని, సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.



# అన్ని భాషల్లోనూ వరుస చిత్రాలు


## పలు చిత్రాలతో బిజీగా నటి రాశీఖన్నా


రాశీఖన్నా.. భాషతో సంబంధం లేకుండా వచ్చిన అవకాశాల్ని అందుకుంటూ కథానాయికగా కొనసాగు తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు హిందీ చిత్రాలు, రెండు తమిళ చిత్రాలు ఉన్నాయి. అయితే తెలుగు తెరపై కనిపించి రెండేళ్ల కావొస్తుంది. ఈ నెల 30న ఆమె పుట్టినరోజు సందర్భంగా ఇన్ స్టాగ్రామ్ వేదికగా అభిమానులు, సన్నిహితులతో సరదాగా ముచ్చటించింది. 'తెలుగు సినిమా ఎప్పుడూ' అంటూ రాశీఖన్నాపై ప్రశ్నల వర్షం కురిపించారు అభిమానులు. 'ప్రస్తుతం నాలుగు చిత్రాలతో బిజీగా ఉన్నా. తెలుగుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే చెబుతా' అని సమాధానమిచ్చింది రాశీఖన్నా. ప్రస్తుతం ఆమె విక్రమ్ మాస్సేకి జోడీగా 'టీఎంఈ'లో నటిస్తోంది. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఈ సందర్భంగా చిత్రీకరణ అనుభవం, దర్శకుడు, సహనటులు ప్రోత్సహించిన తీరును వివరిస్తూ సోమవారం తన ఇన్ స్టాగ్రామ్‌లో ఓ ఉద్వేగభరితమైన పోస్టును పెట్టింది. దర్శకుడు, హీరోలతో కలిసి ఉన్న ఓ ఫొటోను ముక్కలైన హృదయం ఎమోజీని జోడించి పోస్ట్ చేసింది. నా హృదయానికి ఎంతో దగ్గరైన 'టీఎంఈ' చిత్ర షూటింగ్ పూర్తైంది. ఇందులో నాది విచిత్రమైన పాత్ర. ఊహకందని మలుపు లుండే ఓ అందమైన పాత్ర. కెమెరా ముందుకొచ్చినప్పుడు, ఆ పాత్రలో లీనమైనప్పుడు నా నరాలు లాగేసేవి. నాలో తుఫాను చెలరేగేది.

కొన్ని సందర్భాల్లో మానసికంగా ఆ ప్రభావం నుంచి తేరుకోలేక పోయేదాన్ని. అంత బలంగా, ప్రభావితంగా ఉంటుందా పాత్ర. ఆ సమయంలో విక్రమ్ నాకు అండగా ఉన్నాడు. నటనలతో మెలకువలు చెప్పాడు. దర్శకుడైతే ప్రతి దశలో, ప్రతి సన్నివేశంలో నన్ను పాత్రలోకి పరకాయప్రవేశం చేసేలా చూశారు. ఈ ఉద్విగ్నత అనుభవాలను మీతో పంచుకోకుండా ఉండలేకపోతున్నా. ఇలాంటి భావన కలగడం ఇదే మొదటిసారి అని అన్నారు.

ప్రస్తుతం రాశీఖన్నా తమిళంలో ఆరణ్మనై-4, మేథావి, హిందీలో యోధ, టీఎంఈ చిత్రాలతో బిజీగా ఉంది. మరో పక్క ఈ నెల 30న రాశీఖన్నా పుట్టినరోజు సందర్భంగా అడ్వాన్స్ శుభాకాంక్షలు చెబుతున్నారు అభిమానులు.

# బన్నీతో కలిసి నటించాలని ఉంది






మనసులో మాట బయటపెట్టిన కృతిసనన్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ ఈ ఏడాది 'ఆదిపురుష్' మూవీ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో రామాయణం ఆధారంగా తెరకెక్కిన సినిమా ఫ్లాప్ అయినా ఇందులో సీత పాత్రలో కృతి సనన్ నటన ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇటీవల ఈ ఏడాది ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇదే వేడుకలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి కృతి సనన్ దిగిన ఫోటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ గా మారింది. అదే సమయంలో తనకు బన్నీతో కలిసి నటించాలని ఉందని కూడా చెప్పింది. తాజాగా ఇదే విషయంపై మరోసారి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కృతి సనన్. 'అల్లు అర్జున్‌ను మొదటిసారి జాతీయ అవార్డుల వేడుకలో ప్రత్యక్షంగా చూశాను. అప్పుడు మేమిద్దరం ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. ఆయన అద్భుతమైన నటుడు. తన నటనకి నేను అభిమానిని. చాలా తెలివైన వ్యక్తి. బన్నీతో కలిసి పనిచేసే క్షణం కోసం ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నా. ఎవరైనా దర్శకుడు మా ఇద్దరితో సినిమా తీయాలని ఆశిస్తున్నా. ఇది త్వరగా జరగాలని కోరుకుంటున్నా' అంటూ మరోసారి తన మనసులో కోరికను బయట పెట్టింది కృతి సనన్. బన్నీతో కలిసి నటించాలని ఉందని ఈ హీరోయిన్ చెప్పడం ఇది మొదటిసారి కాదు. తనకు నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందిస్తూ బన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా దానికి ఆమె స్పందిస్తూ.. 'మీతో కలిసి నటించాలని ఉంది' అంటూ రిప్లై ఇచ్చింది. అలా సందర్భం వచ్చిన ప్రతిసారి బన్నీతో కలిసి నటించాలని ఉందని చెప్పడం ఫ్యాన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. దీంతో కృతి సనన్ కామెంట్స్‌కి ఏకీభవిస్తూ ఫ్యాన్స్ సైతం మీకు కచ్చితంగా బన్నీతో నటించే ఛాన్స్ వస్తుందంటూ సోషల్ మీడియా వేదికగా తమ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు.ఈ క్రమంలోనే తాను నిర్మాతగా తీస్తున్న ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. 'మహిళా ప్రాధాన్యం ఉన్న సినిమాలను తీయాలనుకుంటున్నాను. ప్రస్తుతం నిర్మిస్తున్న 'దో పత్తి' అనే సినిమా సవాళ్లతో కూడుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్ కి నిర్మాతగా వ్యవహరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది కృతి సనన్.